# స్త్రీ పురుష సమానత్వం



Stree Aur Purush me Samanata ki Vaastavikata (Telugu)

# స్త్రీ పురుష సమానత్వం

రచన:

బుష్రా సాదిఖా

అనువాదం:

కె.ఎం.ఎ. సుబ్‌హాన్

TRUST

ప్రకాశకులు

తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్ట్

సందేశభవనం, లక్కడ్‌కోట్, ఛత్తాబజార్,

హైదరాబాద్-500 002. ఫోన్: 040-24564583

**Stree Purusha Samanatwam**
**Stree Aur Purush me Samanata ki**
**Vaastavikata (Telugu)**

**TIP Series No.** : **282**

Written by : Bushra Sadiqa

Translated by : K.M.A. Subhan

*All Rights Reserved with Publishers*

2nd Edition : January 2018

Copies : 2000

**Price** : **Rs.30**

ISBN : 978-93-81111-32-1

Published by : **Telugu Islamic Publications Trust** (Regd.)
Sandesha Bhavanam,
Lakkadkot, Chatta Bazar,
Hyderabad-500 002. India.
Phone: 24564583
Fax : +91 +40 – 24576237
e-mail: tiphyderabad@rediffmail.com

Typeset by : Geeturai Graphics
Lakkadkot, Hyderabad-2.

Printed at : : Cosmic Printers
Lakkadkot, Hyderabad-2.

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో...

# స్త్రీ- పురుష సమానత్వం

## రెండు మాటలు

స్త్రీ విముక్తి ఉద్యమాల ఫలితంగా స్త్రీ పురుష సమానత్వ నినాదాలు అత్యంత ఉత్సాహంగా, ఉచ్ఛస్థాయిలో నేడు వినిపిస్తున్నాయి. ఫలితంగా భావ జాలంలో విపరీతమైన మార్పులు సంభవించాయి. స్త్రీలు తమ గృహాల నుండి బయటకు వచ్చి పురుషులతో కలిసి బజారుల్లో, హెూటళ్ళలో, దుకాణాల్లో, ఆఫీసుల్లో, కార్ఖానాల్లో శ్రమ చేస్తూ ఆర్థిక సంపాదనలో నిమగ్నమవుతున్నారు. స్త్రీలకు- వారు స్త్రీలైన కారణంగా ప్రకృతి వారికి ప్రసాదించిన పనుల నుండి సెలవు దొరకలేదు. (దొరకదు కూడా), దానికితోడు అదనంగా సంపాదనా బాధ్యత కూడా వారిపై మోపబడింది. ఫలితంగా కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమై పోతుంది. తల్లి దండ్రుల సంరక్షణను, శిక్షణను కోల్పోయిన పిల్లలు సమాజానికి వరాలుగా కాక, శాపాలుగా మారిపోయారు. రకరకాల చెడులకు గురవ నున్నారు.

ఇస్లాం స్త్రీ పురుష సమానత్వాన్ని సమర్థిస్తుంది. సమానత్వ ఉద్యమానికి మార్గదర్శిగా నిలుస్తుంది. అయితే ఇస్లాం దృష్టిలో సమానత్వమంటే చేసే పనులు, సంపాదించే సంపదపై ఆధారపడి వుండదు. ఇస్లాం, హక్కులు, సంపాదనా రహిత జీవన కార్యరంగాలలో సమానత్వాన్ని స్థిరపరిచింది. అదే సమయంలో స్త్రీ పురుషుల కార్యక్షేత్రాలను స్పష్టంగా

వేరుపరిచింది. ఈ కార్యరంగ విభజన ఫలితంగా ఇస్లామీయ నైతిక శిక్షణ ఫలితంగా ఉనికిలోకి వచ్చే సమాజంలో ప్రజలు సామాజిక చెడులకు, అవ్యవస్థకు, నైతిక పతనాలకు గురికారు.

ఈ పుస్తకంలో ఒకవైపున పాశ్చాత్య తరహా స్త్రీ పురుష సమానత్వం ద్వారా సమాజంలో చోటు చేసుకున్న చెడులను, సామాజిక ద్వేషాలకు, అనైతిక అశ్లీలతను ప్రస్తావించడమయింది. మరోవైపున స్వభావసిద్ధమైన సమానత్వానికి ఇస్లామీయ తాత్వికత అందించిన సత్యమైన, సవ్యమైన చిత్రాన్ని ఆవిష్కరిం చింది. ఈ గ్రంథ రచయిత్రి స్వయంగా ఒక స్త్రీ అయిన కారణంగా అనేక భయా లను స్త్రీ దృష్టి కోణం నుండి విశ్లేషించారు. ఈ కారణంగా స్త్రీ జీవితంలోని అనేక అంశాలను, విభిన్న కోణాలను సమగ్రంగా అధ్యయనం చేశారు, దృష్టి సారించారు. తద్వారా ఈ గ్రంథంలో ఇస్లామీయ శిక్షణ, జీవన విధానం మాత్రమే స్త్రీలకు దైవదత్త కార్యాచరణను అందించిందనీ, తద్వారా వారికి సంపూర్ణ రక్షణ, సామాజిక గౌరవం ప్రసాదించిందనే రుజువులతో సహా స్పష్టపరిచారు.

సందేశ విభాగం
జమాఅతె ఇస్లామి హింద్
5-12-2012

## స్త్రీ- పురుషుల మధ్య సమానత్వం

స్త్రీ, పురుష సమానత్వం, ఎంత ముఖ్యమైన విషయమంటే, అనేక సామాజిక సమస్యలు దీనితో ముడిపడి ఉన్నాయి. కుటుంబ జీవితంలోని సమస్త సుఖాలు, సంక్షేమాలు ఈ విషయం మీదనే ఆధారపడి ఉంటాయి. మానవులు మంచివారుగా, లేక చెడ్డవారుగా మారడం కూడా ఈ అంశం మీదనే ఆధారపడి వుంటాయి. సామూహిక జీవన వ్యవస్థలో స్త్రీ పురుషుల మధ్యవున్న సంబంధాలే నిజానికి, ఆ సమాజ సభ్యతా సంస్కృతులుగా చెప్ప వచ్చు. ఈ సభ్యతా సంస్కృతుల భవంతి పునాదుల్లో ఏమాత్రపు తేడా వచ్చినా, వక్రత చోటు చేసుకున్నా ఆ భవంతి మొత్తంగా వంకర టింకరగా మారిపోతుంది.

స్త్రీ పురుష సంబంధాల విశ్లేషణ, నిర్ధారణ ఎంత సరళంగా పైకి కనిపించినప్పటికీ అది చాలా జటిలమైనది. మనిషి సహజ నైజం. ప్రకృతి, వాస్తవాలు స్పష్టంగా పరిశీలించనంతవరకు ఈ సంబంధాలను శాస్త్రీ యంగా, సహేతుకంగా అర్థం చేసుకోవడం కష్టతరమవుతుంది. మనిషి తనలో తాను ఒక సంపూర్ణ ప్రపంచంలా వుంటాడు. మనిషి శారీరక నిర్మాణం బాహ్య, అంతర్ విధివిధానం, శక్తిసామర్థ్యాలు, యోగ్యతలు, కోరికలు, కాంక్షలు, అవసరాలు, భావజాలపరమైన తాత్వికతలు, అనుభూతులు తనకూ, బయట ఉన్న సముదాయాలతో ఏర్పడే సంబంధ బాంధవ్యాలు అన్ని ఒక సంపూర్ణ ప్రపంచాన్ని కలిగివుంటాయి. ఈ ప్రపం చంలోని ఒక్కొక్క అంశం పట్ల సంపూర్ణ జ్ఞానం, అవగాహనలు ఏర్పరచు కోనంతవరకు మనిషిని సంపూర్ణంగా అర్థం చేసుకోవడం సాధ్యం కాదు. అదేవిధంగా మనిషిని సంపూర్ణంగా అర్థం చేసుకోనంతవరకు మానవ జీవితానికి సంబంధించిన ప్రాథమిక సమస్యలను, మరీ ప్రత్యేకించి

స్త్రీపురుష సమానత్వ సంబంధ విషయాన్ని అర్థం చేసుకోవడం సాధ్యమే కాదు.

మన ఆర్జిత జ్ఞానం సంపూర్ణమైనది కాదు. 'ఫలానా విషయంలో నేను సంపూర్ణ జ్ఞానం కలిగి వున్నాను' అని ఎవరూ సవాలు విసరలేదు. ఒక సమస్య పరిష్కరించబడితే మరొకటి సిద్ధంగా వుండనే వుంటుంది. మనిషి ఒకే సమయంలో అన్ని కోణాల్లో, జ్ఞాన సంబంధ అన్ని రంగాల్లో సంపూర్ణ జ్ఞానం కలిగివుండటం సాధ్యమేకాదు. ఒక విషయం మన దృష్టిలో వుంటుంది. మరొక విషయం తప్పిపోతుంది. మరికొన్నింటి నుండి దృష్టి మరలిపోతుంది. మరికొన్ని విషయాల్లో వ్యక్తిగత ఇష్టాయిష్టాలు అడ్డంకులుగా నిలుస్తాయి. మనిషిలోని ఈ బలహీనత లేక సహజ నిస్సహా యుతల కారణంగా మనిషి స్వయంగా తన జీవిత సమస్యలను సైతం పరిష్కరించుకోవడంలో సంపూర్ణత సాధించలేడు. జీవిత సమస్యలను పరిష్కరించడానికి స్వయం కల్పిత ఉపాయాలు ఎన్ని ఆలోచించినా, అభియోగాలు ఎన్ని చేసినా అయితే అవి విఫలమయ్యాయి. లేకుంటే పాక్షిక సఫలతను అందించాయి. మరికొన్ని వికటించి కొత్త సమస్యలకు కారణ మయ్యాయి. కనుక మానవ జీవిత సమస్యలన్నింటికి సంపూర్ణ పరిష్కారం కోసం, ఆ సమస్యలన్నింటిని సంపూర్ణంగా పరిశీలించగలిగే శక్తి, చూడ గలిగే దృష్టి అవసరమవుతుంది. ఈ శక్తి, దృష్టి, మనిషి కలిగివుండటం సాధ్యమే కాదు. సర్వసృష్టిని సృష్టించిన సృష్టికర్తకు మాత్రమే ఈ శక్తి వుంటుంది. స్త్రీ పురుషుల సృష్టికర్తకు మాత్రమే వారి సహజత్వం గురించి నైపుణ్య నీచత్వాల గురించిన జ్ఞానం ఉంటుంది. వారిలోని ప్రతిభా పాటవాల గురించి, శారీరక, మానసిక నిర్మాణాల గురించిన సంపూర్ణ జ్ఞానం సృష్టికర్తకు మాత్రమే ఉంటుంది. సృష్టికర్త అందించిన ఈ సంతు

లన, సమన్యాయ విధి విధానాన్ని 'ఇస్లాం'గా సృష్టికర్త స్వయంగా మానవ సమాజానికి అందించాడు. మానవ హక్కుల స్థాపన కోసం, ధ్వజవాహకునిగా సమన్యాయ వ్యవస్థాపకునిగా మానవునికి మార్గదర్శనం అందించేందుకే ఇస్లామీయ జీవన విధానం అనుగ్రహించ బడింది. ఏ ఒక్క వ్యక్తి స్త్రీ అయినా పురుషుడయినా తమ హక్కుల నుండి వంచించబడకుండా వుండాలి. అదే సమయంలో వ్యక్తి తన హక్కుల వినియోగం, అనుభవింపులో ఇతరుల హక్కుల హద్దులను అతిక్రమించకుండా వుండాలి.

## మానవ జీవితంలోని విభిన్న కోణాలు

ఒక వ్యవస్థను విజయవంతంగా నడపడానికి అందులోని విభిన్న భాగాలను వాటి వాటి స్థానాలలో చక్కగా అమర్చవలసి ఉంటుంది. ప్రపంచ వ్యవస్థను సంక్షోభరహితంగా నిర్వహించడానికి అవసరమైన సూత్రాలను, విధి విధానాలను సృష్టికర్త అల్లాహ్ నిశ్చయించాడు. విశ్వప్రభువుచే సృష్టించబడిన ఈ విశ్వవ్యవస్థలో సర్వమానవులు తమ అవసరాల పరిపూర్తి కోసం ఒకరిపై మరొకరు ఆధారపడి వుండటం పై సూత్రాలలో, విధి విధానాలలో భాగంగా వుంది. వీరిలో ప్రతి ఒక్కరూ ఒకరి విషయంలో నిష్ణాతులుగా, మరో విషయంలో అసమర్థులుగా వుంటారు. ఒక అంశంలో కోరిక తీర్చేవారుగా వుంది, మరో అంశంలో కోరిక కోరేవారుగా వుంటారు. ప్రతి ఒక్కరూ మరొకరి నుండి సహాయ సహకారాలు పొందడం ద్వారా తమలోని కొరతలను పరిపూర్తి చేసుకుంటారు. జీవిత లక్ష్యాలను సంపూర్ణం చేసుకోవడానికి కృషి చేస్తూ వుంటారు. భూమ్యాకాశాల నిర్మాణంలోనూ, రాత్రింబవళ్ళ పరిభ్రమణం

లోనూ, శీతోష్ణస్థితుల మార్పులలోనూ, జల భూఆవరణముల నిర్మాణం లోనూ ఈ విధమైన చలన సూత్రాలనే మనం చూస్తాం. ఈ నిర్మాణంలో ఎవరూ మరొకరి ద్వారా నిస్పృహకు లోనయ్యే అవకాశమే లేదు. ఒకటి కంటే ఇంకొకటి ఉత్తమ స్థానం కలిగి కూడాలేదు. నా స్థానం ఇతరుల స్థానం కంటే ఉన్నతమైనదని సవాలు విసిరే అవకాశమే లేదు. కార్యాచరణ సంబంధాలలో, ఒకరిపై మరొకరు ఆధారపడటంలో, ఆధారం అందించడంలో ప్రతి ఒక్క అంశమూ మాధ్యమంగా పనిచేస్తూ వుంది. ఇందులో వారి వారి స్థానాల స్థాయి దృష్ట్యా ఎటువంటి ఉచ్ఛ నీచాలు కలిగివుండవు. విశ్వవ్యవస్థ నిర్వహణలో ఇవి అన్ని వాటి వాటి స్థాయి మేరకు అన్ని సమానమైనవిగానే పరిగణింపబడతాయి.

మరొక విషయాన్ని కూడా తర్కం ఆధారంగా ఆలోచిద్దాం. విశ్వ వ్యవస్థలోని విభిన్న భాగాలు వాటి వాటి స్థానాల్లో సమానత్వం కలిగి వున్నప్పటికీ, ఇవి మరొకరి కార్యక్షేత్రంలో ఎప్పుడూ జోక్యం చేసుకోవడం జరగదు. భూమి+ఆకాశంలో సమానం కనుక ఈ రెండూ ఢీకొట్టుకోవడం చేయవు. తన సమానత్వపు అహం చేత చంద్రుడు, సూర్యుని కక్ష్యలో ప్రవేశించడం, పరిభ్రమించడం చేయలేడు. రాత్రి తన సమానత్వపు పునాదిపై పగటి సరిహద్దులో కలుగ చేసుకోవడం కుదరదు. వేడితనం, గజగజ వణికే చలిలా రూపధారణ చేయజాలదు. సమానత్వపు పునాదులపై భూమి, సముద్రంపై ఆక్రమణ కొనసాగించడమూ చేయజాలదు. పైన పేర్కొన్న విశ్వ నిర్మాణంలోని వ్యవస్థలన్ని కేవలం ఒక్క క్షణం సమానత్వపు అహంకారాన్ని ప్రదర్శించి ఒకరి కార్యరంగంలో మరొకరు ప్రవేశించినట్లయితే ఈ విశ్వవ్యవస్థ మొత్తంగా అతలాకుతలనుయి పోతుంది. సరిగ్గా ఇదే సూత్రం, విధివిధానాల ఆధారంగా స్త్రీ పురుషులు ఇరువురూ

సమానత్వం కలిగివుంటారు. జీవితపు పరుగు పందెంలో స్త్రీ పురుషులిరువురూ సహచరులు, సహాయకులుగా వుంటారు. జీవితపు బరువు బాధ్యతలను ఇరువురూ కలిసి భరిస్తారు. సభ్యతా సంస్కృతుల నిర్మాణంలో ఇరువురూ భాగస్వాములై ఉన్నారు. మానవ జీవితపు ఉద్దేశ్యాల పరిపూర్తిలో, బాధ్యతా నిర్వహణలో ఇరువురూ సమ భాగస్తులయి వున్నారు. జీవితం స్త్రీ, పురుషులు ఇరువురిపై ఆధారపడి వుంటుంది. పురుషునికి జీవిత లక్ష్యం వున్నట్లుగానే స్త్రీకి కూడా ఉద్దేశ లక్ష్యాలు వుంటాయి. వీరిరువురి అస్తిత్వం ద్వారానే సృష్టికర్త తన ఉద్దేశ్యాన్ని పరిపూర్తి చేస్తూ వున్నాడు.

## స్త్రీ పురుషుల తమ తమ కార్యక్షేత్రాలు

స్త్రీ పురుషులు ఇరువురూ బ్రతుకుబండికి రెండు చక్రాలయినప్పటికీ వారి వారి కార్యక్షేత్రాలు వేర్వేరుగా భిన్నంగా ఉన్నాయి. ఈ భిన్నత్వం వీరి సహజ భిన్నత్వాలకు అనుగుణంగా వుంది. ఈ ఇద్దరి ఉనికి లక్ష్యం, ఉద్దేశ్యమే వీరి విభిన్న భూమికల నిర్వహణ కోసమే జరిగినట్లు తెలుస్తుంది. ఇరువురిలో ఒకరి అస్తిత్వానికి మానవ ఉత్పత్తి, అభివృద్ధి కొరకు విశేషమైన సహనం, శక్తిసామర్థ్యాలు ప్రసాదించబడ్డాయి. మరొకరి అస్తిత్వానికి శారీరక శ్రమ, పరిశ్రమ చేయడానికి అవసరమైన శక్తి సామర్థ్యాలు ప్రసాదించబడ్డాయి. సృష్టికర్తచే ప్రసాదించబడిన ఈ విశేష శక్తి సామర్థ్యాలను మనం నిర్లక్ష్యమూ చేయలేము, మార్చనూ మార్చలేము. ఇంకా, దేనిపైనా వ్యర్థమూ, అవసరమూ అని తేల్చి జీవిత కర్మాగారపు సూత్రాల నుండి, విధి విధానాల నుండి మినహాయించనూ లేము. స్త్రీ పురుషులకు వేర్వేరు అవయవ నిర్మాణాలు కలిగిన శరీరం ప్రదానం చేయడంలోనే సృష్టి ఉద్దేశ్యం దాగివుంది. ఆ ఉద్దేశ్యాల పరిపూర్తి కోసమే ఆయా అవయవ

నిర్మిత శరీరం ప్రధానం చేయబడింది. ఈ శరీర నిర్మాణం వారి వారి కార్య క్షేత్రాలు వేర్వేరుగా వుండాలని స్పష్టపరుస్తున్నాయి. సృష్టికర్తచే ప్రసాదిం చబడిన ఈ అవయవ నిర్మాణాల కార్యక్షేత్రాలను నిర్లక్ష్య పరిచినా, ఆయా క్షేత్రాల పరిధుల్లో మార్పులు, చేర్పులు చేసినా దాని ఫలితంగా ఒకరిపై బాధ్యతా బరువులు ఎక్కువ కావడమో లేక తక్కువ కావడమో జరిగి తీరుతుంది. కనుక మానవ జాతి క్షేమం- సంక్షేమాల రహస్యం కేవలం ఈ విషయాన్ని స్పష్టంగా అర్థం చేసుకోవడంపై ఆధారపడి వుంది. ఎవరి నిర్దేశిత కార్యక్షేత్రాలలో వారు బాధ్యతగా ప్రవర్తిస్తే ఎటువంటి ఎదురు దెబ్బలు తగలని జీవితం మానవ జాతికి ప్రాప్తమవు తుంది. ఎవరి యోగ్యతలు, సహజత్వాలకు అనుగుణంగా తమ తమ కార్యక్షేత్రాలలో కృషి చేయడమే ఉభయ కుశలోపరి కాగులుగుతుంది. అలాకాని పక్షంలో, అనేక జఠిల సమస్యలు జీవితాన్ని చుట్టిముట్టి మనిషిని అశాంతికి, నష్టానికి, కడకు పతనానికి గురిచేస్తాయి.

ఇస్లాం స్త్రీ పురుషుల సమత్వాన్ని, సమ హెూదాను ఆహ్వానిస్తుంది. జన్మరీత్యా ఇద్దరూ సమానులేనని అయితే, వారి వాస్తవిక సహజ స్వభావ సిద్ధమైన యోగ్యతలు, ప్రతిభల మేరకు సామూహిక జీవితంలో వారికి వేర్వేరు కార్యక్షేత్రాలను ఏర్పరచింది. ఎవరు ఏ స్థానంలో వుంటూ తమ పూర్తి గౌరవ మర్యాదలతో ఆస్థానానికి న్యాయం చేయగలరో వారినీ ఆస్థానంలో నిలుపుతుంది. ఫలితంగా వారి వారి యోగ్యతలు, సహజ శక్తి సామర్థ్యాల ద్వారా సమాజం లబ్ది పొందగలుగుతుంది. స్త్రీ పురుషుల జన్మ ద్వారానే వారికి హక్కులు, బాధ్యతలు రెండు కూడా విశ్వప్రభువు అయిన సృష్టికర్త అల్లాహ్ అందించాడు. అందులో ఒకరి బాధ్యతలకు ఎక్కువ గౌరవం, మరొకరి బాధ్యతలకు తక్కువ గౌరవం అనేది వుండదు.

బాధ్యతలు, హక్కుల విధి నిర్వహణలరీత్యా ఇరువురు సమాన గౌరవం, విలువలూ కలిగివుంటారు. ఇంటి నిర్వహణ చాలా తేలిక అయిన విలువలేని పనిగా, ఆఫీసు పని కఠినమైన విలువ కలిగినదిగా భావించడం పెద్ద పొరపాటు. బిడ్డల పెంపకం, పోషణ, శిక్షణ విలువలేనిదిగా, ఉద్యోగ వ్యాపారాల నిర్వహణ చాలా విలువ కలిగినదిగా భావించడం మహా పొరపాటు. సామూహిక, సామాజిక జీవనవ్యవస్థ నిర్వహణకు అవసరమైన పనులు అన్ని కూడా అత్యంత అవసరమైనవే... సమానమైన గౌరవం, విలువలు కలిగినవే. ఈ సామాజిక యంత్రంలో ఏ ఒక్కవిభాగం కూడా విలువలేనిదిగా వుండదు. ప్రతి విభాగం తన కర్తవ్యాన్ని, సక్రమంగా నిర్వర్తిస్తూ వున్నంతవరకు ఈ యంత్రం నిరాఘాటకంగా పనిచేస్తూ వుంటుంది. సక్రమ ఫలితాలను అందిస్తూ వుంటుంది. ఈ యంత్రంలోని ప్రతి చిన్న లేక పెద్ద విభాగానికి కూడా సమానమైన ప్రాధాన్యతే వుంటుందని తెలుసుకోవాలి.

## స్త్రీ పురుషుల హక్కులలో సమానత్వం- దాని నిజం అర్థం

ఇప్పుడు మనం 'అధికారం' లేక 'హక్కు' అనే పదానికి అర్థ తాత్పర్యాలు, నిర్వచనం వగైరాలు తెలుసుకుందాం. ఇంకా స్త్రీ పురుష లిరువురిలో అధికారాలు- హక్కుల మధ్య సమానత్వం వాస్తవికతనూ విశ్లేషించి చూద్దాం. ప్రముఖ పాశ్చాత్య మేధావి 'గాలసస్' హక్కు లేక అధికారాన్ని ఈ క్రింది పదాలలో నిర్వచించాడు. మానవ హక్కులు లేక ప్రాథమిక అధికారాలు అనే పదాలు ఆధునిక కాలానికి చెందినవి. పరంపరా గతంగా మానవులకు వున్న స్వభావిక హక్కులను, అధికారాలనే నేడు 'హక్కులు' అని పిలుస్తున్నాం. ప్రతి మనిషికి, ప్రతి ప్రాంతంలోనూ,

ప్రతి సమయంలోనూ అతడు ఇతర మనుషుల లేక ప్రాణుల హక్కులను, సదాచారంతో, వివేకవంతంగా చెల్లిస్తూ తన హక్కులను వినియోగించు కోవాలి. ప్రతి మనిషికి వున్న న్యాయమైన హక్కును అణిచి వేయకుండా వారిని వారి హక్కుల విషయంగా వంచించకుండా వుండాలి.'

ప్రతి మనిషి లేక పౌరుడు చట్టబద్ధంగా పొందే అధికారాలను లేక హక్కులను మానవ హక్కులు అంటాం. అనగా ఏదైతే పొందవలసిందో అది 'హక్కు' కాగా, ఏదైతే చేయవలసివుంటుందో అది కర్తవ్యంగా వుంటుంది. తద్వారా స్త్రీ అయినా పురుషుడైనా తన ప్రాణం, సంపదలకు రక్షణ, మానమర్యాదలకు సంరక్షణ, జీవించేందుకు సురక్ష, వ్యక్తిగత స్వేచ్ఛకు గ్యారంటీ, భావప్రకటనకు స్వేచ్ఛ అత్యాచారాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపే స్వాతంత్ర్యం, న్యాయాన్ని పొందే హక్కు, ఆర్థిక సంరక్షణా అధికారం, నేరాల నుండి తన్ను తాను రక్షించుకునే హక్కులాంటి మౌలిక సమస్యలు ప్రాప్తం కావాలి. హక్కులు, అధికారాల్లో సమానత్వం అనే విషయంగా పైన పేర్కొన్న హక్కులన్నింటినీ సమానంగా పొందే అధికారం ప్రతి స్త్రీపురుషునికి వుండాలి. పైన పేర్కొన్న అధికారాలు, లేక హక్కులు పొందే స్వేచ్ఛ అణిచివేయబడుతూ వున్నప్పుడు అందుకు వ్యతిరేకంగా ప్రతిఘటిస్తూ గొంతెత్తే స్వేచ్ఛ, న్యాయవ్యవస్థ ద్వారా న్యాయాన్ని పొందే అధికారం లేక హక్కు వుండాలి.'

స్త్రీ పురుషుల అధికారాల్లో హక్కుల్లో ఇస్లాం అందించిన సమాన త్వాన్ని పరిశీలించేముందు ఒక ప్రాథమికమైన ప్రశ్నను మనం వేసుకో వలసి వుంటుంది. ప్రస్తుతింపబడిన అధికారాలు, హక్కులు ఎవరు నిర్ధారిం చారు' నైతికంగా, న్యాయపరంగా వాటి స్థానం ఏమిటి? మనిషి తన వ్యక్తిగత జ్ఞానం, శక్తిమేరకు ఈ సూత్రాలను, అధికారాలు హక్కులను

రచించగలడా? మనిషికి, మరొకరి అధికారాలు, స్వేచ్ఛ, బాధ్యతలకు సంబంధించిన సూత్రాలను నిర్ధారించే హక్కు ఉన్నదా? మానవ హక్కులు అనేవి స్వాభావికమైనవిగానూ, సహజమైనవిగానూ కాక మానవ సంస్థలు, సంఘాలు, రాజ్యాంగ రచనల ద్వారా లేక సంధి ఒప్పందాల ద్వారా నిశ్చ యింపబడగలవా? నిజం ఏమిటంటే– మానవ అధికారాలు లేక హక్కుల పునాదులు కేవలం సృష్టికర్త అందించిన విధి విధానాలలో, అదేశాలలో వుంటాయని తెలుసుకోవాలి. ఆయన ప్రతి మనిషికి అతని స్వభావ నైజాల పునాదులపై హక్కులను నిశ్చయించాడు. మనుషుల మధ్య సంబంధాల ప్రాథమిక సూత్రాలను సృష్టికర్తయే స్వయంగా అందించాడు. చివరి దైవప్రవక్త ముహమ్మద్(స) తన చివరి హజ్ సందర్భంగా చేసిన ప్రసంగంలో 'మానవ హక్కుల అధికారిక ప్రకటనా పత్రాన్ని' ప్రపంచానికి అందించారు. ఈ మానవ హక్కుల అధికారిక ప్రకటననూ, స్వయంగా విశ్వప్రభువు అందించిన ఖుర్ఆన్ ఆదేశాలనూ ముందుంచుకొని పరిశీ లిస్తేనే వాస్తవిక మానవ హక్కులు మనముందు ఆవిష్కరింపబడతాయి. అప్పుడు మానవ హక్కుల ధ్వజవాహకుడు కేవలం ఇస్లాం మాత్రమేననే సత్యం మనకు అర్థమవుతుంది. నిజానికి ప్రపంచ చరిత్రలో మొట్ట మొదటగా స్త్రీకి గౌరవం, అధికారపు హక్కులు అందించింది ఇస్లామ్ మాత్రమే. నేడు ప్రపంచంలో హోరెత్తుతున్న స్త్రీ విముక్తి నినాదాలు అన్ని నాటి సామాజిక విప్లవకారులు, చివరి ప్రవక్త హజ్రత్ ముహమ్మద్(స) ద్వారా ప్రపంచానికి పరిచయం చేయబడి సంస్థాపించబడినవేనని తెలుసుకోవడం అవశ్యం. ఆ విప్లవ గొంతు మానవ దృష్టికోణాన్ని పూర్తిగా భవ్యమైన దిశలో మరల్చివేసింది. అప్పటివరకు అమలులో వున్న మానవతా విలువలను శాశ్వతంగా సరైన మార్గంలోనికి మళ్ళించివేసింది.

కనుక ఏ విశ్వప్రభువు మానవుల మధ్య అధికారాలు, హక్కుల సూత్రబద్ధతను కల్పించాడో ఆ విశ్వప్రభువు సృష్టికర్తకే అత్యుత్తమ రీతిలో వాటిని ఆచరించే అనుభవించే మార్గాన్ని అందించాడు. కాబట్టి వాస్తవ దృష్టిలో, అధికారాలు, హక్కులు అన్నీ ఆ సృష్టికర్త అనుగ్రహ ప్రసాదితాలు మాత్రమేననే సత్యాన్ని తెలుసుకోవాలి.

## సమానత్వపు పొరపాటు అవగాహన

నేటి సమానత్వపు అర్థం ఈ క్రిందివిధంగా తెలియపర్చబడుతుంది. స్త్రీ పురుషులిరువురూ ఒకే విధంగా (సమానంగా) జన్మిస్తున్నారు. దేశ నిర్మాణంలో కార్యనిర్వహణలో ఇరువురికి సమాన అవకాశాలు లభ్యమవ్వాలి. సృష్టికర్త పురుషునికి ఏ ఏ శక్తులు, ప్రత్యేకతలు ప్రసాదించాడో- వాటి ద్వారా అతను ఏ ఏ పనులు చేయగలడో ఆయా పనులన్నీ స్త్రీ కూడా చేయగలుగుతుంది. కనుక స్త్రీ పురుషుల కార్యక్షేత్రాలు కూడా ఒక్కటిగానే సమానంగా వుండాలి. నేటి స్త్రీ విముక్తి ఉద్యమాలు అన్ని ఈ అర్థాన్నే కలిగి వున్నాయి. అంటే స్త్రీ, యుద్ధ ట్యాంకులు, విమానాలు, రైళ్ళు, ఓడలు, రోడ్డు నిర్మాణ వాహనాలు, సామానులతో నిండిన లారీలు నడపనంత వరకు, వెల్డింగ్ సెట్టులు, సుత్తి ఇనుప పనిముట్లు చేతిలో ధరించనంతవరకు, బ్రిడ్జీలు డ్యాములూ ఎత్తైన ఆకాశ హర్మ్యాలు నిర్మించడంలో దిగనంతవరకు వారికి పురుషులతో సమానత్వం పొందే అదృష్టం, సౌభాగ్యం అందదు పురుషులు పని చేసే ఈ రంగాలలో స్త్రీ కూడా ప్రవేశించనంతవరకు ఆమెకు సమానత్వం లభించదు. కాని, నిజానికి సమానత్వం అనేది అధికారం, హక్కులకు సంబంధించినది కాదు. అది కేవలం చేసే పనుల లేక కర్తవ్యాల మధ్య సమానత్వం అవుతుంది. ఇదే అవగాహన అటు స్త్రీ సంఘాలలోనేకాక ఇటు పురుష మస్తిష్కాలలో కూడా తిష్టవేసుకుని వుంది.

బాధ్యతలు, కర్తవ్యాలలో ఎదుగుదల కోరుకునే స్త్రీలు తాము తమ అధికారపు హక్కులను డిమాండ్ చేస్తున్నామనే భ్రమలో మునిగివున్నారు.

పైన పేర్కొనబడిన స్త్రీ పురుష సమానత్వపు పొరపాటు అర్థం, స్త్రీ నుండి ఆమె స్త్రీత్వాన్ని గుంజివేసింది. ఆమెను పురుషునిగా మారిపోయే ధోరణి కలుగజేసింది. ఈ కారణంగా ఆమె కేశాలంకరణ, వస్త్రధారణ, నడక, మాట, ఆట, వ్యాయామాలతోపాటు ఇతర రంగాలన్నింటిలో పురుషునికి నకలుగా తన్ను మార్చుకోసాగింది. ఫలితంగా స్త్రీ, పురుషుడిని అనకరిస్తూ అతని వెంట పరుగిడుతూ స్వయంగా పురుషుని రూపాన్ని పొందే ప్రయత్నం చేస్తుంది. స్త్రీ తన ఉచిత, సహజ స్వభావమైన స్థానాన్ని కోల్పోతున్న ఫలితం, దాని దుష్ప్రభావం మొత్తం సమాజంపై పడుతుంది. దాని విష ఫలితాలను స్త్రీతోపాటు మొత్తం సమాజం అనుభవించవలసి వుంటుంది. అదే సమయంలో పురుషుని సహజస్థానం అతనికి లభించకపోతే తద్వారా వునికిలోకి వచ్చే రుగ్మతలకు స్వయంగా పురుషుడు గురికావడమే కాక మొత్తం సమాజం సదరు రుగ్మతలకు గురవుతుంది. లేక పురుషునిలోని యోగ్యతలు, సహజ ప్రతిభలను, సరైన స్థానంలో ఉపయోగించని కారణంగా సమాజం పొందవలసిన లాభాలను పొందక పోగా విపరీతమైన నష్టాలకు గురై తీరుతుంది.

పై పుటల్లో పేర్కొనబడిన సమానత్వపు అసంబద్ధ తర్కం, పరిభాష, పైపై మెరుగుల ద్వారా చాలా సహేతుకంగా కనబడుతుంది. ఊహల్లో విహరించే స్త్రీ పురుషులను అప్పీలు చేస్తుంది కూడాను. అయితే ఈ పునాదులపై ఒక సమాజం నిర్మింపబడి అనుభవంలోకి వచ్చినప్పుడు ఈ అహేతుక సమానత్వపు బలహీనతల దుష్ఫలితాలు ప్రస్ఫుటమవడం మొదలెడతాయి. ఆ సమయంలో ఈ సామాజిక భవంతి పునాదులు

బూడిదపై వున్నాయని తెలుస్తుంది. ఈ భవంతి ఏ క్షణంలోనైనా కూలి పోగలదని తెలుసుకుంటాడు. ఇదే పునాదులపై నిర్మింపబడిన పాశ్చాత్య దేశాల్లో ఏర్పడిన దుష్ప్రభావాల, దాచినా దాగని సత్యాలుగా మనముందున్నాయి. పై పాశ్చాత్య సమానత్వం ఒకవైపున స్త్రీ భుజాలపై అధిక బాధ్యతల బరువును మోపింది. అదే సమయంలో స్వార్థ పురుషాధిక్యత తన మనోల్లాసానికి, కోరిక, కాంక్షలు అవసరాలు తీర్చడానికి ఉపయోగపడే అంగడిబొమ్మగా మార్చివేసింది. గృహం నుంచి కార్యాలయం వరకు, కార్ఖానాలు ఇతర దుకాణాల్లో ప్రైవేట్ సెక్రెటరీలు, స్టెనోగ్రాఫర్ల వంటి ప్రత్యేక పేర్లు తగిలించి వారి సామీప్యాన్ని వెకిలిచేష్టలతో ఆనందించేలా మార్చింది. వారి ద్వారా లైంగిక తృప్తిలాంటి లాభాలను, విలాసాలను ఆస్వాదిస్తూ స్త్రీని మోడల్ గర్ల్, సెక్స్‌వర్కర్స్ లాంటి ఆధునిక నామాలను, రూపాలను కల్పించి తమ వ్యాపారాలను పెంచుకున్నారు.

నేటి పరిస్థితి ఎంతగా దిగజారిందంటే సిగరెట్,బ్లేడ్, మద్యం టూత్‌పేస్ట్, సబ్బుల్లాంటి వందలాది ఉత్పత్తుల విక్రయానికి స్త్రీ సౌందర్యం అంగాంగ ప్రదర్శనలు, ఒంపుసొంపుల విన్యాసాలు ఉపయోగించబడతున్నాయి. ఉత్పత్తుల ప్రచారం, కొత్త వినియోగదారులను ఆకర్షించే సాధనంగా నేడు స్త్రీ మార్కెట్‌లో వినియోగించబడుతుంది. యూరప్ వ్యాపారం మొత్తంగా చివరికి వార్తా ప్రసారాలు కూడా ఈ రోగానికి గురైపోయాయి. అక్కడ స్త్రీలను ముట్టుకోవడం, అశ్లీల జోకులు వేయడం, డేటింగ్‌కై పిలవడం సర్వసాధారణమైంది. అయినా పశ్చిమ దేశాలలో ఒకే పని చేసే స్త్రీ పురుషుల మధ్య వేతనాల వ్యత్యాసం కొనసాగుతూనే ఉంది. ఈ వివక్షపై అక్కడ నిరసనలు తెలియజేయబడుతూనే ఉన్నాయి. ఏ ఏ మైదానాలలో స్త్రీ పురుషులు సమానంగా నిలబెట్టబడ్డారో ఆ

మైదానాలలో స్త్రీ శరీరంలో ప్రకృతి సహజమైన సుకుమారత్వం కారణంగా ఎంత ప్రయత్నించినా స్త్రీలు పురుషులతో సమానంగా నిలబడలేక పోతున్నారు. గతంలోనే కాక వర్తమానంలో కూడా పెట్టుబడిదారి దేశాలైన సామ్యవాద దేశాలైన బాధ్యతాయుతమైన ఉన్నత పదవులు అన్నీ పురుషులకే కట్టబెడుతున్నాయి. స్త్రీలు ఆ పదవులకు అనర్హులుగా భావిస్తున్నాయి.

## సమానత్వపు అసలు అర్థం (హక్కుల్లో సమానత్వం)

సమానత్వపు నిజ అర్థం ఏమిటంటే, జన్మరీత్యా స్త్రీ, పురుషులు ఇరువురూ సమాన హెూదా కలిగి వుంటారు. ఏవిధంగా పురుషుడు గౌరవ మర్యాదలకు అర్హుడో - అదే విధంగా స్త్రీ కూడా గౌరవ మర్యాదలకు అర్హురాలే. ఏవిధంగా ఒక వ్యక్తి పురుషుడైన కారణంగా కొన్ని ప్రత్యేకతలు, సహజ శక్తులు, ప్రతిభలూ కలిగివున్నాడో- అదే విధంగా ఒక స్త్రీ కూడా స్త్రీ అయిన కారణంగా కొన్ని ప్రత్యేకతలు సహజ శక్తులు, ప్రతిభలూ, యోగ్యతలతో జన్మించింది. ఏ విధంగా ఒక పురుషుడు తను సహజస్థితి ద్వారా విశేషమైన భావనలు, కోరికలు, ఆవశ్యకతలు కలిగివున్నాడో- అదేవిధంగా స్త్రీ కూడా విశేష భావనలు, కోరికలు సహజ ఆవసరాలను కలిగివుంది. కనుక స్త్రీ, పురుషులు ఇద్దరూ తమ సహజ కోరికలు, భావనలు, అవసరాలను సూర్యచంద్రుల్లాగా తమ తమ పరిధుల్లో సృష్టికర్త అభీష్టాన్ని పూర్తి చేసేందుకు కంకణబద్ధులై ఉండాలి. సామాజిక వ్యవహారాల్లో వారి వారి సహజ శక్తిసామర్థ్యాల పునాదులపై బాధ్యతలూ హక్కులూ ఉండాలి. ప్రతి ఒక్కరూ జన్మరీత్యా పొందిన నైజాలు ప్రత్యేకతలను వారి వారి పరిధుల్లో వుంటూ సమానంగా స్వతంత్రంగా, విధులు, బాధ్యతలు, హక్కులను నెరవేర్చాలి. ఇస్లామీయ తాత్వికత ప్రధానంగా మూడు విషయాలపై దృష్టి వుంచింది.

మొదటిది, స్త్రీ పై పురుషుడు, తన శారీరక శక్తి తద్వారా లభించిన అధికారాలను అనుచితంగా ఉపయోగించి లాభపడటం, ఆమెపై అత్యాచారం చేయడం జరగకూడదు. స్త్రీ పురుషుల మధ్య సంబంధం యజమాని సేవకురాలి సంబంధంగా వుండకూడదు.

రెండవది, స్త్రీ సామాజికంగా తన స్వభావ సిద్ధమైన భూమికను పోషించడానికి అవసరమైన అన్ని అవకాశాలు అందుబాటులో వుండాలి. వాటిద్వారా ఆమె లబ్ధిపొందుతూ తనలోని ప్రత్యేకతలను మరింతగా అభివృద్ధి పరచుకోవాలి. తద్వారా నాగరికత, సభ్యతా సంస్కృతుల నిర్మాణంలో తన భూమికను అత్యంత గొప్పగా ఆచరించే ప్రదర్శించే అవకాశం స్త్రీకి వుండాలి.

మూడవది, స్త్రీ తన జీవితంలో విజయం, సఫలతల ఉత్తమ స్థానాలు పొందే అవకాశాలు మెండుగా వుండాలి. అయితే ఆమె విజయం, ఉన్నతులు, సఫలతలు అన్నీ స్త్రీ అయిన కారణంగా మాత్రమేవుండాలి. పురుషునిగా మారిపోవడం ఆమె అధికారమూ కాదు. హక్కుగానూ ఉండదు. పురుషునిగా పురుషుల రంగంలో జీవించడానికి అవసరమైన శిక్షణ స్త్రీకి అందించడం సభ్యతా సంస్కృతుల రీత్యా సమాజానికి లాభకరం కాదు. సరికదా నష్టదాయకం.

పై ధారణల పునాదులపై ఇస్లామీయ చరిత్ర ప్రారంభంలో స్త్రీకి నభూతో నభవిష్యతి లాంటి ఉత్తమ స్థానం లభించింది. సభ్యతా సంస్కృతుల చరిత్ర అందుకు సజీవ సాక్ష్యంగా వుంది. దాని తాలూకు సంఘటనల వాస్తవాలను ఉటంకించడం అవసరమూ లేదు. ఇస్లామీయ చరిత్రను అధ్యయనం చేసినవారికి ఈ సత్యం అత్యంత స్పష్టంగా సాక్షాత్కరింపబడుతుంది.

## రెండు ఆలోచనా విధానాల మధ్య వ్యత్యాసం

ఆలోచించి చూడగా పేర్కొనబడిన రెండు ఆలోచనా విధానాలు తమ తమ సిద్ధాంతాలు, పరిణామాలు, ప్రభావాలరీత్యా విభిన్నమైనవి గానూ, రెండింటి మధ్య వ్యత్యాసం తూర్పు పడమరల వున్నంతగానూ అర్థమవుతుంది. పై రెండు ఆలోచనా విధానాలు, వాటి తాత్వికతల ఆధారంగా ఏ జీవన వ్యవస్థ నిర్మాణమవుతుందో ఆ రెండు వ్యవస్థలూ పరస్పరం వ్యతిరేకమైనవిగా వుండక తప్పదు. వాటి పునాదులు, ఉపరితల నిర్మాణాలు, అంతర్గత నిర్మాణపు విధి విధానాలు, సామూహికతల ఆకృతి, సామాజిక ప్రయోజనాలు, వాటి ఉద్దేశ్యాల పరంగానూ ఈ రెండు వ్యవస్థలూ విభిన్నమైనవిగా వుంటాయి. ఇందులోని ఏ ఒక్క విభాగమూ రెండో దానితో ఎంతమాత్రమూ పొసగదు. ఈ రెండు వ్యవస్థలను కలిపి ఏదైనా సాధించే ప్రయోగం చేసినట్లయితే అందులో విపరీతమైన విధ్వంసం సృష్టించబడి మొత్తం సామూహిక వ్యవస్థనే ఛిన్నాభిన్నపరుస్తుంది.

ప్రాథమిక హక్కులను ముందుంచుకొని, ఇస్లాం స్త్రీ పురుషుల మధ్య సమానత్వాన్ని ఏవిధంగా స్థాపించగోరుతుందో, అందులోని సహజత్వం శాస్త్రీయతలను పరిశీలిద్దాం రండి!

సమాజంలో స్త్రీ పురుషుల మధ్య వుండవలసిన సమానతా రూపాన్ని దైవ చివరి నిబంధనావళి దివ్యఖుర్‌ఆన్ ఈ క్రింది పదాలలో స్పష్టపర్చింది.

> "మానవులారా! మీ ప్రభువుకు భయపడండి. ఆయన మిమ్మల్ని ఒకే ప్రాణి నుండి పుట్టించాడు. అదే ప్రాణినుండి దాని జతను సృష్టించాడు." *(దివ్యఖుర్‌ఆన్ 4: 1)*

పై దైవవాక్యం ప్రాచీన సంస్కృతిక ధర్మాలు ఏ ఏ అంశాల ద్వారా స్త్రీని హీనురాలు, దీనురాలు, రెండవ తరగతి పౌరురాలిగా నిర్ధారించాయో ఆ వాదనలన్నింటినీ నిర్ద్వందంగా ఖండించింది. స్త్రీ కేవలం సాధారణ సృష్టికాదని ఆమె జన్మ తుచ్ఛమైనది కాదని విస్పష్టంగా ఇస్లాం ప్రకటించింది. ఆమె అస్తిత్వం అర్థరహితమైనది కాదు. ఏ జీవం నుండి పురుషుడు అస్తిత్వంలోకి వచ్చాడో - అదే జీవం నుండి స్త్రీ కూడా అస్తిత్వంలోనికి వచ్చింది. ఏ విధంగా మానవ సహజ నిర్మాణానికి పురుషుడు మూల స్తంభమో– అదేవిధంగా స్త్రీ కూడా మూలాధారమే. సమాజ అస్తిత్వం, దాని నిర్మాణం, భవిష్యత్తు మొత్తంగా స్త్రీ పురుషులిరువురిపై సమానంగా ఆధారపడి వుంది. ఒకరు ఎక్కువ మరొకరు తక్కువ కాదు. స్త్రీ పురుషులు ఇద్దరూ సమానమైన హెూదా హక్కులు కలిగి వుంటారు. అల్లాహ్ వద్ద ఉత్తమ స్థానం, శ్రేష్టత్వం పొందడానికి ప్రమాణం 'తఖ్వా' (దైవనిష్ఠ)గా చెప్పబడిందే తప్ప, వారి లింగభేదం గురించి చెప్పబడనే లేదు. సృష్టికర్త అల్లాహ్ ఈవిధంగా ఆదేశించాడు.

> **"మానవులారా! మేము మిమ్మల్ని ఒకే పురుషుని నుండి, ఒకే స్త్రీనుండి సృజించాము. తరువాత మీరు ఒకరినొకరు పరిచయం చేసుకునేందుకు మిమ్మల్ని జాతులుగానూ, తెగలుగానూ చేశాము. వాస్తవానికి మీలో అందరికంటే దైవనిష్ఠ (భయభక్తి) గలవాడే అల్లాహ్ దృష్టిలో ఎక్కువ గౌరవ పాత్రుడు"** ***(49: 13)***

మరణానంతర జీవితంలో ఉత్తమ స్థానాలు సఫలతలు లింగ భేదంపై ఆధారపడి నిర్ణయించబడవు. తత్భిన్నంగా సంపూర్ణ సమానత్వం, సైద్ధాంతిక ధర్మపునాదులపై స్త్రీ అయినా, పురుషుడైనా సృష్టికర్త అల్లాహ్ ఆయన చివరి ప్రవక్త ముహమ్మద్(స)ల ఆదేశానుసారం జీవనయాత్ర

కొనసాగించడంపై ఆధారపడి ఉన్నాయి. ఈ విషయంగా దివ్యఖుర్ఆన్ ప్రకటన ఇలా వుంది.

**"పురుషుడైనా, స్త్రీ అయినా సత్కర్మలు చేస్తే విశ్వాసి అయిన పక్షంలో మేము వారిని ప్రపంచంలో పరిశుద్ధ జీవితం గడిపేలా చేస్తాము. (పరలోకంలో) అటువంటి వారికి వారి ఉత్తమ కార్యాలకు అనుగుణంగా ప్రతిఫలాలను ప్రసాదిస్తాము." (16: 97)**

**"మీలో ఎవరి శ్రమనూ నేను వృధాగా పోనివ్వను. పురుషుడైనా స్త్రీ అయినా మీరు అంతా ఒకే రాశికి చెందినవారు." (3: 195)**

అనగా, స్త్రీ పురుషులెవరైనా తమ కర్మలపత్రాలను సంకల్ప, ఆచరణల ద్వారా పవిత్రపర్చుకుంటే శోభాయమానంగా తీర్చిదిద్దుకుంటే వారి కోసం సాఫల్య విజయాలు నిశ్చయం చేయబడివున్నాయి.

దైవగ్రంథం దివ్యఖుర్ఆన్ స్త్రీపురుషులను మానవులుగా సంబోధిస్తూ మానవులుగా వారి మధ్య సమానత్వాన్ని ప్రకటించింది. మరికొన్ని చోట్ల విశ్వాసుల స్థాయిల్లో ఇద్దరిదీ సమానంగా సంబోధించింది. "ఓ మానవులారా!', 'ఓ విశ్వాసులారా! అని అనేకచోట్ల ఇద్దరినీ జంటగా సంబోధించడమయింది. కొన్ని సందర్భాలలో మగవారు మాత్రమే సంబోధించబడినట్లు, స్త్రీలు కూడా సంబోధించబడ్డారు. స్త్రీని ఆమె స్త్రీ అయిన కారణంగా ఆమెను హీనపర్చడం గాని, లేక పురుషునికి తోకగా గాని ఆమెను చిత్రీకరించలేదు. తత్ వ్యతిరేకంగా ఆమెకు విశేషమైన గౌరవ స్థానాన్ని దివ్యఖుర్ఆన్ ప్రసాదించింది.

**"పురుషులు సంపాదించిన దానికి తగినట్లుగా వారి భాగం**

**వుంటుంది. స్త్రీలు సంపాదించిన దానికి తగినట్లుగా వారి భాగం వుంటుంది."** ***(దివ్యఖుర్ఆన్ 4: 32)***

## నిజ సమానత్వం- దాని నిర్ధారణ

స్త్రీ పురుషులలో కేవలం పురుషునిలోని సహజ ప్రత్యేకతల పునాదులపై అతనికి ఎటువంటి ప్రాముఖ్యతనూ ఇస్లాం అంగీకరించదు. ఈ వాస్తవాన్ని దైవగ్రంథంలోని పైన పేర్కొన్న వాక్యం స్పష్టం చేసింది. ఆ వాక్యపు పూర్తి పాఠం ఈ క్రింది విధంగా వుంది.

**"అల్లాహ్ మీలో ఎవరికైనా ఇతరులకు ఇచ్చిన దానికంటే ఎక్కువ ప్రసాదించి వుంటే దానికి ఆశపడకండి. పురుషులు సంపాదించిన దానికి తగినట్లుగా వారి భాగం వుంటుంది. స్త్రీలు సంపాదించిన దానికి తగినట్లుగా వారి భాగం వుంటుంది. అయితే, అల్లాహ్‌ను ఆయన అనుగ్రహం కొరకు ప్రార్థిస్తూవుండండి. నిశ్చయంగా అల్లాహ్ సకల విషయ పరిజ్ఞానం కలవాడు."** ***(4: 32)***

పై వాక్యాల ద్వారా స్త్రీ పురుషులలో సహజంగా ప్రకృతి సిద్ధంగా ఏఏ విశేషతలు, ప్రత్యేకతలు, శ్రేష్టతలు వున్నాయో అవి కేవలం ఏ ఒక్కరికి మాత్రమే చెందినవి కావు. తత్‌భిన్నంగా ఈ శ్రేష్టతలో ఇరువురుకూడా సమాన భాగస్వాములయివుంటారు. అవి స్పష్టపర్చబడింది. మరోవైపున స్త్రీ పురుషుల సఫలతలు ఒకరిపై నొకరు ఈర్ష్య చెందడం కొరకు కాదు. ఇంకా, ఒకరినొకరు అనుకరించేందుకు కూడా సరికదా. ఎవరి శ్రేష్టతలు, ప్రత్యేకతల రీత్యా ఏ భాగం, ఏదైనా ప్రసాదం ఎవరికి ఎంత లభించిందో దానికి కృతజ్ఞురాలై వాటి వాటి హక్కులను, బాధ్యతలను నెరవేర్చుతూ వుండేందుకు అవిరళ కృషి చేయాలి.

సృష్టికర్త, స్త్రీ పురుషుల కార్యక్షేత్రాల ఏర్పాటులో, అందుకు అవసరమైన శ్రేష్టతల అనుగ్రహాల ప్రసాదంలో ఎవరి పట్లా పక్షపాతం చూపలేదు. పిసినారితనం ప్రదర్శించనూ లేదు. పురుషునిలో నూతన జీవన రచనకు, నూతన జీవ ఆవిష్కరణకు అవసరమైన యోగ్యతలు ప్రసాదించిన సృష్టికర్త అదే సమయంలో స్త్రీలో– సదరు నూతన రచన, ఆవిష్కరణను, దాని ప్రభావాలను భరించే, సహించే సహనపు విధి విధాన కళను ప్రసాదించాడు. పురుషునికి అధికారం, చట్ట శాసనాల అమలు లాంటి ధైర్యసాహసాలను ప్రసాదించిన సృష్టికర్త స్త్రీకి సామాజిక మూలక్షేత్ర మైన గృహాన్ని పరిరక్షించే దానిని సంస్థాపించే క్షమత, యోగ్యతలను ప్రసాదించాడు. పురుషునిలో విశేష విద్యాభిలాషను వుంచిన సృష్టికర్త, స్త్రీకి సైతం ప్రత్యేక విద్యాభిలాషను వుంచాడు. పురుషునికి బలం, సాహసం, దారుఢ్యాలను ప్రసాదిస్తే స్త్రీకి సౌందర్యం, మృదుత్వం, సౌజన్యం, లాలిత్యం, ఆకర్షణల వంటి మధుర వరాలను అందించాడు. ఈశ్వర ప్రసాదితమైన ఈ దివ్య– భవ్య వరప్రసాదాలు అందులోని సహజ సౌందర్యాలు వారి వారి ఆధిక్యతల పునాదిపై ప్రసాదించబడలేదు. కేవలం వారి వారి సహజ ప్రకృతిసిద్ధ విశేషతలపై ఆధారపడి ప్రసాదించబడినాయి.

## సామాజిక సమానత్వం

ఇస్లాం స్త్రీకి తల్లి, సోదరి, భార్య, కుమార్తెల స్థాయిల్లో సమానత్వం మాత్రమే కాదు కొన్ని అంశాలలో పురుషునికన్నా శ్రేష్ట స్థానాన్ని హక్కులను అధికారాలను అందించింది.

## తల్లి స్థానంలో స్త్రీ

"ఒక వ్యక్తి దైవప్రవక్త(స)ను కలిసి ఉత్తమ వ్యవహారశైలికి

అందరికంటే అధిక అర్హత ఎవరిది? అని ప్రశ్నించాడు. అందుకు ప్రవక్తశ్రీ 'నీ తల్లి' అని సమాధానమిచ్చారు. ఆ వ్యక్తి, తరువాతి స్థానం ఎవరిది? అని ప్రశ్నించాడు. అందుకు 'నీ తల్లిది' అని బదులిచ్చారు. ఆ వ్యక్తి ఆ తరువాతి స్థానం ఎవరిదని మూడవ సారి ప్రశ్నించాడు. మరలా 'నీ తల్లిది' అని బదులిచ్చారు. నాలుగవసారి ఆ వ్యక్తి తరువాతి స్థానమెవరిదని ప్రశ్నించగా 'నీ తండ్రిది' అని వివరించారు. అంటే, స్త్రీ స్థానం ఒక తల్లిగా పురుషుని కన్నా అనగా తండ్రికన్నా ఉత్తమ వ్యవహారశైలికి మూడురెట్లు అధిక ప్రాధాన్యత కలిగివుంది.

## కుమార్తె స్థానంలో స్త్రీ

దైవప్రవక్త ముహమ్మద్(స) ఇలా సెలవిచ్చారు : ఏ వ్యక్తి అయినా ఇద్దరు కుమార్తెలను కలిగివుండీ, వారిని ఉత్తమ రీతిలో ఆలనా పాలనా కొనసాగించినట్లయితే తీర్పుదినాన (ప్రళయదినాన) నేను- ఆ వ్యక్తి ఈ విధంగా అతి సమీపంగా ఉంటాము' అని తన చేతి రెండు వేళ్ళను కలిపి చూపారు." (ముస్లిం)

## సోదరి స్థానంలో స్త్రీ

స్వంత సోదరుని ఆస్తిలో సోదరికి భాగం ఇవ్వబడింది. ఆమె పవిత్రతల పరిరక్షణ పోషణ సంరక్షణ విషయంలో సోదరునికంటే సోదరికే అత్యధిక ప్రాధాన్యత, స్థాయి సోదరికి ఇవ్వబడింది. (తండ్రి ఆస్తిలో వారసత్వపు భాగం ఆమెకు వుండనే వుంది.)

## పత్ని స్థానంలో స్త్రీ

భార్యగా స్త్రీకి అత్యధిక స్థాయి హెూదా ఇవ్వబడింది. భర్త అయిన పురుషునికి ఈ విధంగా తెలుపబడింది. ప్రపంచంలో పురుషునికి

ప్రసాదించబడిన వరప్రసాదాలు–దైవానుగ్రహాలు అన్నింటిలో ఉత్తమ అనుగ్రహం అతని 'ధర్మపత్ని' అని స్పష్టపరచబడింది. స్త్రీకి తానున్న సామాజిక, రక్తసంబంధ హోదాలన్నింటిలో శ్రేష్టత ఉత్తమ వ్యవహారశైలికి ప్రథమ అర్హురాలిగా ఇస్లాం ప్రకటించింది.

## సాంస్కృతిక సమానత్వం

గౌరవ మర్యాదలు, సభ్యతా సంస్కృతుల రీత్యా ఇస్లాం స్త్రీకి పురుషునికంటే అధిక ప్రాధాన్యత, హక్కులు, అధికారాలు అందించింది.

## భర్త ఎంపిక హక్కు

పురుషునికి తన భార్యగా ఒక స్త్రీని ఎంపిక చేసుకునే అధికారమున్నట్టే– స్త్రీకికూడా ఇస్లాం అదేవిధమైన హక్కును ఇచ్చింది. ఆమె ఇష్టానికి వ్యతిరేకంగా ఎవ్వరూ ఆమెను వివాహం చేసుకోవడం కుదరదు. ఆమె తన ఇష్టపూర్వకంగా ఒక విశ్వాసికి వివాహ సందేశం పంపదలిచితే దానిని ఎవరూ నిరోధించలేరు. అయితే తన గౌరవనీయ స్థాయికి భంగం కలిగేలా ఆమె తనకుతానుగా ఎవరి ప్రమేయం లేకుండా వివాహం చేసుకోదు. అంతేకాక తాను ఇష్టపడిన పురుషుని గుణగణాలు పరిశీలించి చూడటం కూడా ఆమెకు సాధ్యంకాదు. కుటుంబ గౌరవం, స్వయంగా తన మర్యాదకు భంగం కలిగని రీతిలో తన 'వలి' లేక 'వకీలు' ద్వారా ఆమె తన భర్తను ఎంపిక చేసుకోవచ్చు. అయితే సదరు వలి– వకీలు (సంరక్షకులు) కూడా ఆమె ఇష్టానికి వ్యతిరేకంగా వివాహం చేయదలిస్తే ఆమె వారిని నిర్ద్వందంగా వ్యతిరేకించవచ్చు. ఇస్లామీయ చట్టం, న్యాయవ్యవస్థ ఆమెకు పూర్తి మద్దతుగా నిలుస్తుంది. రెండు కుటుంబాల మధ్య సాంస్కృతిక, సామాజిక, ధార్మిక స్థాయిల్లో సమానత్వం పరిగణనలోని తీసుకోవడం చాలా అవసరమని ఇస్లాం నొక్కి వక్కాణించింది.

## ఖులా హక్కు

ఇస్లామీయ వివాహ వ్యవస్థలో పురుషునికి 'తలాఖ్' ఇచ్చే అధికారం వున్నట్టే స్త్రీకి కూడా తమకు ఇష్టంలేని, అత్యాచారి, దౌర్జన్యపరుడు అయిన భర్తనుండి 'ఖులా' పొందే అధికారం ఇవ్వబడింది. నికాహ్‌ను రద్దుపర్చే, భర్తతో వేరుపడే అధికారాన్ని స్వేచ్ఛను ఇస్లాం స్త్రీకి అందించింది.

## పునర్వివాహ హక్కు

ఇస్లాంలో వితంతువులకు లేక తలాఖ్ ఖులాలు పొందిన స్త్రీలకు పునర్వివాహం చేసుకునే సంపూర్ణ స్వేచ్ఛ అధికారం వుంది. అయితే వితంతువు  తన 'ఇద్దత్' (గడువు కాలం) పూర్తి చేసుకొని వుండాలి. ఇతరులు తలాఖ్, ఖులాలు చట్టప్రకారం పొంది గడువు పూర్తి చేసుకొని వుండాలి. ఈ విషయంలో ఎలాంటి షరతులు లేని అనుమతిని ఇస్లామీయ ధర్మశాస్త్రం స్త్రీకి ప్రసాదించింది. ఆమె పూర్వ భర్త గాని, వారి తరఫు బంధువులు గాని, ఆమెను పునర్వివాహం నుండి నిరోధించలేరు. ఈ హక్కు, పునర్వివాహ స్వేచ్ఛ నేటి యూరప్ అమెరికా సమాజాలలో కూడా స్త్రీకి లేదని తెలుసుకోవాలి.

## మాన మర్యాదలు- రక్షణల హక్కు

మానమర్యాదల రక్షణ, సురక్షల చట్టంలో ఇస్లాం స్త్రీపురుషుల మధ్య ఎటువంటి అంతరాన్ని పాటించదు. ఈ విషయంలో సంపూర్ణ సమానత్వాన్ని స్థాపించింది. ధన, మాన, ప్రాణ, గౌరవ మర్యాదల పరిరక్షణ, మానవహక్కుల రక్షణల్లో ఇస్లామీయ చట్టం స్త్రీ పురుషుల మధ్య ఎటువంటి బేధాన్ని పాటించదు.

## ఆర్థిక సమానత్వం

సమాజంలో ఒక వ్యక్తికి అతని ఆర్థిక స్థితి గౌరవ మర్యాదలకు, ప్రాముఖ్యతకు పలుకుబడికి ఒక కారణంగా వుండి తీరుతుంది. ఈఆర్థిక కోణమే నేడు స్త్రీ పురుష సమానత్వ నినాదాలకు కేంద్రంగా వుంది. ఆర్థిక స్థితి పటిష్టంగా పుష్టిగా వుంటే సర్వం సంతృప్తికరంగా వుంటుందని చెప్పవచ్చు. (బహుశా ఈ కారణంగానే ప్రముఖ కమ్యూనిస్టు సిద్ధాంతకర్త కారల్‌మార్క్స్ ఆర్థిక రంగాన్ని పునాదిగా పేర్కొని, మిగిలిన రంగాలన్నింటినీ ఉపరితల అంశాలుగా పేర్కొన్నాడు- అను) ఇస్లామీయ ధర్మశాస్త్రం స్త్రీని సంపాదనా బాధ్యతలనుండి ముక్తిని ప్రసాదించినప్పటికీ ఆర్థిక విషయంగా స్త్రీని పురుషునితో సమానంగానే కాక మరింత ఉచ్ఛస్థానాన్నే అందించింది.

## యాజమాన్యపు హక్కు

ఇస్లాం స్త్రీకి సంపదపై యాజమాన్యపు హక్కు ఇచ్చింది. స్త్రీ తన వద్ద ఉన్న వస్తు సంపదను స్వయంగా యజమాని అయివుంది. ఆమె తండ్రికి, భర్తకు, సోదరులకు లేక ఇతర బంధువర్గానికి ఆమె అధికారంలో కలగజేసుకునే హక్కు లేదు. విశేషమేమంటే భార్యకు తన భర్త సంపద నుండి తన అవసరాల కోసం భాగం పొందే హక్కు అధికారం వుంది. కానీ, ఆమె స్వంత సంపద నుండి ఆమె అనుమతి లేకుండా చిల్లిగవ్వ కుడా భర్త పొందలేడు. ఆమె స్వయంగా వ్యాపారం చేయగలదు. లేక ఇతర ఆర్థిక లాభం పొందే ధర్మబద్ధ విషయాలలో పెట్టుబడి పెట్టగలదు. ఈ అధికారంలో కలుగజేసుకునే లేక ఆమెను నిరోధించే హక్కు ఎవరికీ లేదు.

## పోషణ పొందే హక్కు

ఒక స్త్రీ- భార్య హెూదాలో తాను ఎంత సంపద కలిగివున్నప్పటికీ,

ఆమె ఆలనాపాలనా పోషణా బాధ్యత మొత్తంగా ఆమె భర్తదే అయి వుంటుంది. భర్త తన సంపాదనా శక్తి, ఆర్థిక వెసులుబాటు మేరకు ఆమె పోషణ కొనసాగించాలి. ఈ విషయంగా పురుషుని నిర్లక్ష్యం ఎంతమాత్రం ఆమోదింపబడదు. ఆమె, అతనిపై చట్టపరమైన చర్యలు, ఇస్లామీయ న్యాయస్థానం ద్వారా తీసుకోవచ్చు. ఒకవేళ భర్త పేదవాడిగా వుండి, భార్య అతనికి సహాయపడదలిస్తే అది ఉత్తమమైన దానంగా భావించబడుతుంది. అల్లాహ్ వద్ద ఆమెకు ఈ విషయంగా ఉత్తమ ప్రతిఫలం, రెండింతల పుణ్యఫలం లభిస్తుంది. పతి లేని స్థితిలో తండ్రి, కుమారుడు, సోదరులు లేక స్వయంగా ఇస్లామీయ పాలనా యంత్రాంగం ఆమె పోషణా బాధ్యతను స్వీకరిస్తుంది. ఆమె తన పోషణ నిమిత్తం ఎంతమాత్రమూ విచారించవలసిన అవసరమే వుండదు.

## మహర్ పొందే హక్కు

స్త్రీకి వివాహంలో భర్తను ఎంపిక చేసుకునే హక్కుతోపాటు భర్త నుండి 'మహర్' పొందే హక్కు కూడా ఇవ్వబడింది. (మహర్‌లో ఆమె చిన్న వెండి ఉంగరం నుండి లేక కొన్ని ఖుర్‌ఆన్ వ్యాక్యాలనుండి కొండంత బంగారం వరకు కోరే హక్కు కలిగివుంది- అను) పురుషుడు వివాహ సమయంలో మహర్ చెల్లించడం తప్పనిసరి విధి చేయబడింది.

## ఆస్తి హక్కు

స్త్రీకి, తన భర్త, తండ్రి, సోదరులు, బిడ్డల ఆస్తి నుండి తన వాటా అందుతుంది. వారసత్వ సంపదలో స్త్రీకి పురుషుని భాగంలో సగం లభిస్తుంది. ఈ వ్యత్యాసం ఎందుకంటే- స్త్రీకి పోషణా బాధ్యత నుంచి విముక్తి, మహర్ ధనం పొందే వెసులుబాటు ఉంటుంది కనుక. పురుషునికి

ఈ అవకాశం లేదు. సరికదా, ప్రతి స్థితిలోనూ అతను స్త్రీ సంరక్షణా బాధ్యతలనుండి వైదొలగలేదు. స్త్రీపై ఇటువంటి బరువు బాధ్యతలు పెట్టబడలేదు. భార్య ఎంతటి సంపన్నురాలైనా, భర్తకు ఆమె సంపదపై ఎటువంటి అధికారమూ వుండదు. పైపెచ్చు ఆమె పోషణ ఖర్చు మొత్తంగా అతను భరించవలసి ఉంటుంది. ఈ విధంగా ఇస్లాం స్త్రీని ఆర్థికంగా అత్యంత పటిష్టస్థితిని కలిగించింది, ఆమెకు అండగా నిలిచింది. ఈ విధంగా వారసత్వ సంపద విషయంగా ఆమె పురుషునికి సమానురాలు గానే కాక మరింత హెూదాను కలిగి వుంటుంది.

నేటి పాశ్చాత్య సంస్కృతి స్త్రీని సంపాదించే యంత్రంగా మలిచి నప్పటికీ ఆమెకు ఆర్థిక సమానత్వాన్ని అందించలేకపోయింది. ఇస్లామీయ ధర్మశాస్త్రం స్త్రీని ఇంటికి మహారాణిగా అలరారింపజేయడమేకాక, ఆర్థిక హెూదా కలుగజేసింది. అదే సమయంలో ఆమెకు సంపాదనా బాధ్యత నుండి విముక్తి కలిగించింది.

## విద్య-జ్ఞాన సముపార్జనా హక్కు

స్త్రీకి కేవలం ఆర్థిక ఆలంబన, కుటుంబపర బాధ్యత మాత్రమేకాక ఆమె సర్వతోముఖాభివృద్ధికి, వికాసానికి అవసరమైన విద్యాజ్ఞానాలు పొందే హక్కును కూడా ఇస్లాం ప్రసాదించింది. హక్కు ఇవ్వడమేకాదు దానిని తప్పనిసరి విధి చేసింది. దైవప్రవక్త(స) ఇలా ఆజ్ఞాపించారు.

"విద్య- జ్ఞాన సముపార్జన ముస్లిం స్త్రీ, పురుషులిరువురిపై విధి చేయబడింది."

దైవప్రవక్త(స) ద్వారా ధర్మజ్ఞానం, నైతిక శిక్షణలు పురుషులు ఏవిధంగా పొందేవారో స్త్రీలుకూడా అదేవిధంగా పొందేవారు. స్వతంత్ర

స్త్రీలేకాక బానిస స్త్రీలకు కూడా విద్యాజ్ఞానాలు పొందే హక్కు ఇవ్వబడింది. ప్రవక్త ధర్మపత్నుల్లో మరీ ముఖ్యంగా హ|జత్ ఆయెషా(ర) గారు కేవలం స్త్రీలకేకాక పురుషులకు కూడా ధార్మిక శిక్షణ ఇచ్చేవారు. ప్రముఖ సహాబాలు, తాబయీనులు సైతం ఆమె వద్ద ఖుర్ఆన్ వాక్యాల అర్థ తాత్ప ర్యాలు, ధర్మశాస్త్ర అవగాహనను, ప్రవక్త బోధనల జ్ఞానాన్ని పొందేవారు. విద్యాజ్ఞానాల సముపార్జనలోఇస్లాం స్త్రీపురుషుల మధ్య ఎటువంటి తారతమ్యాన్ని చూపలేదు.సరికదా ఇద్దరికీ సమాన అవకాశాలు హక్కులు అందించింది. అయితే ఆ శిక్షణ, వారి వారి కార్యరంగాలకు నిజ క్షేత్రాలకు చెందినదిగా వుండి వాటిని మరింత మెరుగ్గా తీర్చిదిద్దుకోవడానికి సహాయ కారిగా వుండటం అవసరమని వక్కాణించింది.

స్త్రీకి వ్యాపార హక్కు, సంపాదించేహక్కు, విద్యాజ్ఞానాలు పొందే హక్కులు ఇవ్వబడినా ఆమె నిజ కార్యక్షేత్రం గృహ సీమయే. కనుక ఆమె ఉత్తమ ఇల్లాలుగా ఉత్తమ తల్లిగా శిక్షణ పొందడం చాలా అవసరం. ఆమె పొందే విద్యాజ్ఞానాలు ఆమె రంగంలో ఆమెను నిష్ణాతురాలుగా మలి చేందుకు సహాయకారులుగా వుండాలి. తన ఒడిలోని బిడ్డలను ఉత్తమ పౌరులుగా, ఉన్నత మానవులుగా తీర్చిదిద్దడానికి అవసరమైన జ్ఞానం, విజ్ఞానం ఆమెకు అత్యంత అవసరం. బిడ్డలకు విశాల దృష్టి, ఆలోచనల్లో విస్తృతి, ధైర్యసాహసాలు, నైతిక విలువలు, పరులకు సహాయపడే గుణం, కరుణ, వాత్సల్యాలు నేర్పించే కళ ఆమెకు తప్పనిసరిగా నేర్చుకోవాలి. స్త్రీలకు సంబంధించిన ప్రత్యేక వ్యాధులు, బాధలు, చికిత్సలు ఆమె నేర్చు కొని తీరాలి. పై జ్ఞానం ఆమెను ఒక ఉత్తమ గృహిణిగా తీర్చిదిద్దడానికి సహాయపడతాయి. కనుక ఆమెకు విద్యాజ్ఞానాలు తప్పనిసరిగా ఉండాలి. ఆ తరువాత ఆమె ఏదైనా ప్రత్యేక విషయంపై జ్ఞానాన్ని, లేక కళను

నేర్చుకోదలిస్తే ఆమెకు పూర్తి అనుమతి, సహకారం, హక్కు వుండనే ఉంది. అయితే ఈ అదనపు కళలు, ప్రత్యేక జ్ఞానాలు అన్నీ ఇస్లామీయ నైతిక ధర్మానికి లోబడి వుండటం తప్పనిసరి.

## ధర్మ ప్రచార హక్కు

మంచిని ఆజ్ఞాపించడం, చెడును నిరోధించడం లాంటి ధర్మ ప్రచార విధులు పురుషులపై ఏ విధంగా విధి చేయబడ్డాయో– అదేవిధంగా సత్య జ్ఞానపు సాక్ష్యం ఇచ్చే మహోన్నత బాధ్యత స్త్రీలపై కూడా వుంచబడింది. ఈ బాధ్యత నుండి స్త్రీలు తప్పించబడలేదు. స్త్రీల సహజత్వాన్ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా పరిగణించబడింది. తనతోటి స్త్రీలను ధర్మం వైపు పిలవడం, సత్య సందేశాన్ని వారికి అందించడం, వారి సంస్కరణ కోసం కృషి చేయడం, వారి కష్టసుఖాలలో పాలుపంచుకోవడం లాంటి విధులు స్త్రీలపై వుంచబడ్డాయి. భువిపై ధర్మాన్ని స్థాపించే అవిరళ కృషికి తమ వంతు సహకారాన్ని అందించడం, తన తండ్రి భర్త, బిడ్డలు, సోదరులు, రక్తసంబంధీకులను ధర్మస్థాపనాకృషికి ఉత్సాహ పర్చడం, వారిని కార్య నిర్వాహకులుగా, ధర్మ ధ్వజవాహకులుగా తీర్చిదిద్దడం లాంటి బాధ్యతలు ప్రత్యేకించి విధి చేయబడ్డాయి. హజ్రత్ సమరా బిన్తె మహైక్ (రజి) గారి ఆచరణను ఉల్లేఖకులు ప్రత్యేకించి ఉల్లేఖించారు. ఆమె పరదాలోనే ఉంటూ వీధుల వెంట, బజారుల వెంట, సంతలలో మంచిని ఆజ్ఞాపిస్తూ చెడును విమర్శిస్తూ సందేశ ప్రచారం చేసేవారు. ఆమె చేతిలో చెడును నిరోధించేందుకు ఎప్పుడూ ఒక కొరడా సిద్ధంగా ఉండేది. ఈ కర్తవ్య నిర్వహణలో ఆమె ప్రజలనుగాని, అధికారులనుగాని ఎంత మాత్రమూ ఖాతరు చేసేవారు కాదు. ఈ విధంగా ఆమె ఇస్లామీయ విరోధులకే కాదు,

అంతర్గత భ్రష్టత్వానికి, ద్వంద్వ స్వభావానికి, ప్రదర్శనాబుద్ధికి వ్యతిరేకంగా సంస్కరణాత్మక పోరాటం చేసేవారు. ఇస్లాం స్త్రీకి ఈవిధమైన ధర్మప్రచార, సంస్కరణాత్మక హక్కు కూడా ప్రదానం చేసింది. అదే సమయంలో స్త్రీ తన నైతిక హద్దులకు లోబడి పనిచేయడం గురించి తాకీదు చేసింది. స్త్రీలు సంఘటితమయ్యే హక్కు ఇస్లాం ఇచ్చింది. అయితే ఈ సంఘటిత సంఘం అశ్లీలం, అనైతికతలకు వ్యతిరేకంగా పోరాడేదిగా వుండాలి. మంచిని స్థాపించేదిగా- చెడును తుంచేందుకు కృషి చేసేదిగా వుండాలి. ఈ విషయంలో ఇస్లాం స్త్రీపురుషులకు సమానమైన హక్కును ప్రసాదించింది.

## రాజకీయ సంఘర్షణా హక్కు

ఇస్లాం ప్రాథమికంగా స్త్రీని గృహ వ్యవస్థ నిర్మాణానికి, దాని సంస్కరణకు కట్టుబడేలా ఆదేశించినా, ఆమె ఆలోచనల పరిధికి హద్దులు విధించలేదు. రాజకీయాలు, పరిపాలనా వ్యవస్థ, సైనిక సేవలులాంటి కష్టభూయిష్టమైన పనులు పురుషులకే కేటాయించిన ఇస్లాం, మార్కెట్ ఆర్థిక లావాదేవీలు, సంపాదనల వంటి అంశాలను కూడా పురుషునికే అప్పగించింది. స్త్రీని ఒక ఉత్తమ లక్ష్యసాధన ఉత్తమ సేవ కోసం కఠినమైన శ్రమశక్తి వినియోగాల రంగాల నుండి ఆమెను విముక్తి కలిగించింది. అయితే స్త్రీ, తన గృహ నిర్వహణా బాధ్యతకు సంపూర్ణ న్యాయం చేసిన పిమ్మట, ఆమె ఇతర రంగాలవైపుకు దృష్టి సారించే హక్కును ఇస్లాం అనుమతించింది. అందుకు కొన్ని నైతిక హద్దులను నిర్దేశించింది. బయటి పనుల బాధ్యతను మోసే యావలో పడి స్త్రీ తన గృహస్థ విధులను నిర్లక్ష్యం చేయకూడదు. తన పతి అవసరాలను ఆమె గమనించాలి. భార్యాభర్తలిరు వురూ సందేశ ప్రచారకులయితే ఒకరినొకరు సహకరించుకుంటూ హద్దు లను పరిరక్షించుకుంటూ జీవన రథాన్ని సురక్షితంగా, విజయవంతంగా

లక్ష్యంవైపునకు నడిపించాలి. అలాకాని పక్షంలో అసలుకే మోసం వచ్చే ప్రమాదం వుంది. గృహ వ్యవస్థ ఛిన్నాభిన్నమైపోయే ప్రమాదమూ ఉంది. రాజకీయాలు పరిపాలనా రంగాలు పూర్తిగా స్త్రీకి నిషేధాలు కావు. స్వయంగా ఇస్లామీయ ప్రభుత్వానికి స్త్రీల ప్రత్యేక సమస్యలూ, అవసరాలు, విద్యాజ్ఞాన శిక్షణలకై ప్రణాళికలు తయారు చేయడానికి, వాటి అమలుకు స్త్రీల సహాయ సహకారాలు, సలహాలు అవసరమవుతాయి. అందుకోసం స్త్రీల ప్రత్యేక పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, సాంకేతిక శిక్షణాలయాలు అవసరమవుతాయి. వాటి నిర్వహణ మొత్తంగా స్త్రీల ద్వారానే జరగవలసి వుంటుంది. వైద్యశాలలు, స్త్రీల కౌన్సిళ్ళు ఏర్పడి తద్వారా దేశ పురోభివృద్ధికి స్త్రీల మేధాశక్తి ఉపయోగపడాలి.

ఇస్లాం కేవలం ప్రాథమిక హక్కులు స్త్రీలకు ప్రసాదించడం శ్రేష్ఠతను అందించడమేకాక, ఆ హక్కుల పరిరక్షణ కొరకు న్యాయస్థానాలను ఉపయోగించుకునే పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. స్త్రీల హక్కులు ఉల్లంఘించబడితే వాటి పరిరక్షణకు ఇస్లామీయ న్యాయస్థానాల అండదండలు పుష్కలంగా స్త్రీకి లభించేలా ఏర్పాటు చేసింది. ఇస్లామీయ సమాజంలో స్త్రీకు అన్యాయం జరగడం, అత్యాచారం నెరపడం ఆమోదింపబడదు. హక్కుల పరిరక్షణ కోసం సమాజం, చట్టం, న్యాయస్థానం ఎల్లవేళలా సంసిద్ధమై ఉంటుంది.

ప్రవక్త(స) అనుచరుల్లో ఒకరు తన కుమార్తె వివాహాన్ని ఆమె ఇష్టానికి వ్యతిరేకంగా తన ధనవంతుడైన మేనల్లునితో జరిపించారు. ఆమె దైవప్రవక్త న్యాయస్థానానికి వచ్చి తనతండ్రిపై ఫిర్యాదు చేసింది. తనకు ఈ నికాహ్ ఇష్టంలేదని ఖరాఖండిగా చెప్పింది. అప్పుడు ప్రవక్త శ్రీ 'నీకు ఈ నికాహ్ ఇష్టంలేని పక్షంలో నీవు స్వేచ్ఛగా అతనిని వదిలివేయి'

అన్నారు. అప్పుడు, ఆ వధువు 'ఓ దైవప్రవక్తా! నా తండ్రి నా విషయంలో చేసిన ధర్మవ్యతిరేక చర్యను నేను ఖండిస్తున్నాను. తద్వారా స్త్రీల ఇష్టానికి వ్యతిరేకంగా వారికి వివాహం చేసే హక్కు, అధికారం ఎవరికీ లేదని తెలియపర్చేందుకు ఇలా చేస్తున్నాను' అంది.

## సమానత్వం కంటే ఉత్తమ వ్యవహారశైలి

స్త్రీల పట్ల ఉత్తమంగా వ్యవహరించమని, వారి పట్ల ఉదార వైఖరి అవలంబించమనీ ఇస్లాం ఆదేశించింది. దివ్యఖుర్ఆన్‌లో ఈ విషయం ఇలా తెలుపబడింది.

**"మీరు (మీ భార్యలతో) వారితో సద్భావంతో మెలగండి."** ***(4: 19)***

**"పరస్పర వ్యవహారాలలో ఔదార్యం చూపండి."** ***(2: 237)***

దైవప్రవక్త(స) ఇలా సెలవిచ్చారు : 'మీలో ఎవరైతే తమ భార్యలపట్ల ఉత్తమ వ్యవహారశైలి కలిగివుంటారో, ప్రేమ ఔదార్యం ప్రదర్శిస్తారో వారే ఉత్తములు.' అంటే పురుషునిలోని ఉత్తమ గుణాల కొలమానంగా స్త్రీల పట్ల ఔదార్యాన్ని నిర్ధారించడమయింది.

పై వాస్తవాల వెలుగులో స్త్రీ స్థానాన్ని ఇస్లామీయ సమాజంలో పరిశీలిస్తే- ఆమె ఒక మనిషిగా, మనిషికి వున్న అన్ని హక్కులను కలిగి వుంది. అదే సమయంలో ఆమెస్థాయి పురుషునికంటే ఏమాత్రం తక్కువ గానూ లేదు. ఇంకా మానవజాతి సంరక్షకురాలిగా, ఒక మహోన్నత అమానతు దారురాలిగా, ఆలనా పాలనా శిక్షణలను గరిపే బాధ్యురాలైన ఉపాధ్యాయురాలిగా పురుషునికంటే అధికమైన గౌరవానికి, సన్మానానికి అర్హురాలిగా ఇస్లాం ప్రకటించింది. ఈ కారణంగానే ఆమె పురుషునికన్నా మూడు రెట్లు అధికంగా సేవకు, గౌరవానికి పాత్రురాలయింది.

## స్త్రీ పురుష సమానత్వంలో సామాజిక రుజువులు

పై విధంగా ఇస్లాం సామాజిక, సామూహిక రంగాలలో స్త్రీ పురుషుల మధ్య సంపూర్ణమైన, సహజమైన సమానత్వాన్ని స్థాపించింది. ఏ కోణంలో చూసినా పురుషునికి స్త్రీకన్నా ఎక్కువ గౌరవం, ప్రాధాన్యతలు ఇవ్వలేదు. ఎందుకంటే ప్రకృతి పురుషునికి గాని, స్త్రీకి గాని పక్షపాతికాదు. ఎవరి పట్లా ద్వేషభావమూ చూపదు. స్త్రీని స్త్రీస్థానంలో వుంచి పురుషుడిని పురుష స్థానంలో వుంచి ఇరువురికి సమాన హెూదాను ఇచ్చింది. కాని, మరోవైపున పాలనాపరమైన కాఠిన్యం నుంచి ఆమెను రక్షించేందుకు పురుషునికి స్త్రీ కంటే కొంత ఆధిక్యత ఇచ్చింది. ఈ ఆధిక్యత సామాజిక సంతులనం సాధించేందుకే ఇవ్వబడింది.

> **"పురుషులు స్త్రీలకు (ఖవ్వామ్) సంరక్షకులు, బాధ్యులు. ఎందుకంటే అల్లాహ్ వారిలో ఒకరికి మరొకరిపై ఆధిక్యతలను ప్రసాదించాడు. ఇంకా పురుషులు తమ సంపదను వారి కొరకు ఖర్చు చేస్తున్నందు వల్లనూ."** ***(దివ్యఖుర్ఆన్ 4: 34)***

## 'ఖవ్వాం' పద భావార్థాలు

స్త్రీలపై పురుషులకు ఇవ్వబడిన ప్రాధాన్యత, ప్రాముఖ్యతలరీత్యా వారిని 'ఖవ్వాం' అని పిలవడం జరిగింది. 'ఖవ్వాం' అనే పదానికి అర్థం ఏమిటి? ఎవరిని ఖవ్వాం అని పిలుస్తారు? అనే విషయాలను తెలుసుకోవడం తప్పనిసరి, అవసరం. ఒక సంస్థను లేక సంఘాన్ని లేక సామూహిక వ్యవస్థను నడిపే దానిని సంరక్షించే దాని బాగోగులు చూసే, దాని అవసరాలు, ఆపేక్షలను నెరవేర్చే వ్యక్తిని 'ఖవ్వాం' అని పిలుస్తారు. పురుషుడు పై అర్థాలలో 'ఖవ్వాం' అయి వుంటాడు.

ఒక కుటుంబం నుండి రాజ్య వ్యవస్థ వరకూ అనేక సంస్థలు, సామూహిక నిర్మాణాలు పనిచేస్తూ వుంటాయి. వాటన్నింటిలోనూ, ఆయా సామూహిక నిర్మాణాలకు బాధ్యుడు ఒక్కడే అయివుంటాడు. అలా వుండాలి కూడా. అలాకాకుండా ఒక వ్యవస్థకు ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ మంది సమాన హోదా గల బాధ్యులు వుంటే ఆ వ్యవస్థ చిన్నాభిన్నమయి పోతుంది. 'ఏకత్వం' అనేది కేవలం సృష్టికర్త అయిన దేవునికే పరిమితం కాదు. సృష్టిలోని అన్ని వ్యవస్థల్లోనూ ఈ 'ఏకత్వం' (తౌహీద్) రుజువులు కానవస్తాయి. ప్రతి చిన్నా పెద్దా వ్యవస్థలోనూ ఈ సూత్రమే పనిచేస్తూ వుంది. విద్య, వైద్య, కర్మగారాల వ్యవస్థల నుండి రాజ్య పాలన, సైనిక వ్యవస్థల వరకూ ఈ నియమమే నడుస్తూ వుంది. ఈ సూత్రమే కుటుంబ వ్యవస్థకూ వర్తిస్తుంది. సామాజిక వ్యవస్థకు మూలమైన కుటుంబంలో కూడా ఇదే మూల సూత్రం పని చేస్తూ వుంటుంది. పనిచేయాలి కూడాను.

కుటుంబ వ్యవస్థను స్థిరంగా వుంచడానికి, ప్రతి స్థితిలోనూ పతి పత్నుల్లో ఎవరో ఒకరికి దానిసంరక్షణా బాధ్యతను అప్పగించక తప్పదు. ఒకవేళ ఇరువురూ సమాన హోదా గల అధికారులు కలిగివుంటే ఆ గృహం నిత్యం గొడవలకు, తగాదాలకు నిలయమవుతూ ఉంది. ఈ వాస్తవం నేటి గౌరవనీయ పాశ్చాత్య జాతుల్లో స్పష్టంగా ద్యోతకమవుతుంది. ఈ జాతులు స్త్రీ పురుషులి రువురికీ కుటుంబంలో సమాన హోదా ఇచ్చే ప్రయత్నం చేశాయి. దాని ఫలితాన్ని అనుభవిస్తూ ఉన్నాయి.

ఇస్లాం అత్యంత సహజ జీవన విధానం. ఈ కారణంగా మానవ స్వభావాన్ని అది గౌరవిస్తూ, పతి పత్నుల్లో ఒకరిని కుటుంబ యజమానిగా సంరక్షకునిగా నియమించింది. ఈ బాధ్యతను, హోదాను పురుషునికి ఇచ్చింది. ఈ సంరక్షకుని పాత్రను పోషిస్తున్న కారణంగానే పురుషునికి

స్త్రీపై కొంత ఆధిక్యతనివ్వబడింది. దైవప్రవక్త(స) ఉల్లేఖనం ప్రకారం ఈ హోదా నిర్వహణ గురించి, సంరక్షకుని బాధ్యత గురించి అతడిని ప్రళయ దినాన ప్రశ్నించడం జరుగుతూ ఉంది.

అయితే పై నియామకం, ఆధిక్యతల ద్వారా పురుషుడు శాసిం చేవానిగానూ స్త్రీశాసనాన్ని అమలుపర్చేదిగానూ వుంటారా? పురుషుడు యజమాని గానూ, స్త్రీ సేవికగానూ వుంటారా? వారి మాన మర్యాదలు, గౌరవోన్నతులలో అంతర్యం ఏర్పడదా? అనే అనుమానం కలగకమానదు. అనుమాన నివృత్తి కోసం పై ప్రశ్నలనే కేవలం పురుషులు పనిచేసే వ్యవస్థలకు అన్వయించి చూద్దాం. అక్కడ ఒక పురుషుడు బాధ్యు నిగా వుంటే ఇతర పురుషులు సేవకులుగా, శాసనాన్ని అమలుపర్చేవారిగా గౌరవోన్నతులు లేనివారిగా ఉన్నారా? అక్కడ పైవిధమైన బేధభావం లేనప్పుడు కేవలం కుటుంబ వ్యవస్థలో మాత్రమే ఈవిధంగా ఆలోచించడం న్యాయమా? మానమర్యాదలు, గౌరవోన్నతుల మధ్య సమత్వానికి, బాధ్యతలు, కర్తవ్యాల సమానత్వానికి ఏవిధమైన సంబంధమూ ఉండదు. ఒక ప్రైమరీ పాఠశాలలోని నిబద్ధత గల ఉపాధ్యాయుడు డిప్యూటి కమిషనర్ కంటే ఎక్కువ గౌరవాన్ని పొందుతాడు. దానిపై ఇరువురి హోదాలో అధికారాలలో ఎటువంటి సమానత్వమూ వుండదు. ఒకరి సంరక్షణలో వుండటం లేక పర్యవేక్షణలో గడపటం నీచత్వం, అవమాన కరం ఎలా అవుతుంది? బిడ్డలు తండ్రి సంరక్షణలో వుండటం, వృద్ధ తల్లిదండ్రులు బిడ్డల సంరక్షణలో వుండటం అవమానకరం కానప్పుడు కేవలం భార్య విషయంగా పురుషుడిని నేరస్థునిగా భావించడం ఎంతవరకు న్యాయం. స్త్రీ కూడా భర్తలాగా సంపాదించనంతవరకు ఆమెకు గౌరవ మర్యాదలు దక్కవని తీర్మానించడం ఎంతవరకు సరైనదో విజ్ఞులు ఆలోచిం

చాలి. అయితే ప్రశ్నించేవారు పురుషునికే ఎందుకు 'ఖవ్వాం'గా ఇస్లాం నిర్ణయించింది? స్త్రీ ఆ హోదాకు అనర్హురాలా? అని ప్రశ్నించవచ్చు. పురుషుడినే ఖవ్వాం బాధ్యతల నిర్వహణకు ఇస్లాం ఎందుకు ఎంపిక చేసిందో ఈ క్రింది వివరణ ద్వారా ఈ విషయాన్ని స్పష్టపరచడం జరిగింది.

## స్వభావసిద్ధమైన కార్యక్షేత్రం

నాగరికతా నిర్మాణానికి, సభ్యతా సంస్కృతుల ఉన్నతికి, సామాజిక ఉత్తమ సేవలు స్త్రీ నుండి వాంఛించిన ప్రకృతి, ఆమెకు పునరుత్పత్తి బాధ్యతను అప్పగించింది. ఈ బరువు ఎంత పెద్దది అంటే; ఆమె తన శక్తి యుక్తులన్నింటినీ శారీరక మానసిక శక్తితోపాటు తుదకు ప్రాణాన్ని సైతం పణంగా పెట్టవలసి వస్తుంది. ఈకారణంగా ఆమె బయటి ప్రపంచపు కాఠిన్యం నుంచి, బరువుల నుండి పరిరక్షించబడాలి. ఈ ప్రకృతి సహజ మైన, అత్యంత ప్రధానమైన ఈ బాధ్యతా భారాన్ని స్త్రీ మోస్తున్నది కనుకనే ఆమె మూడు రెట్లు అధిక గౌరవమర్యాదలకు, సేవకు, సురక్షకు హక్కుదారు అయ్యింది. ఆమె కార్యక్షేత్రాన్ని గృహం వరకు పరిమితపర్చడం, పరదా వ్యవస్థను పాటించడం లాంటి ఆదేశాలన్ని ఆమెకు సురక్ష గౌరవప్రద స్థానం ప్రసాదించడానికేనని తెలుసుకోవాలి. వారి నారీతనాన్ని, ఆమె సహజత్వాన్ని సుస్థిరంగా, సురక్షితంగా వుంచడానికి పురుషుడినే సంరక్షకు నిగా నిర్ణయించడం అత్యంత అవశ్యం. స్త్రీ కార్యక్షేత్రాన్ని దైవప్రవక్త(స) ఇలా స్పష్టంచేశారు.

"స్త్రీ తన పతి గృహానికి యజమానురాలు. తన ఈ యాజమాన్య హక్కును గురించి ఆమె బాధ్యురాలై వుంది. ఈ విషయంగా ఆమె ప్రళయ (తీర్పు) దినాన ప్రశ్నించబడుతుంది."

స్త్రీ స్వభావానికి, సుకుమారత్వానికి, సహజ నైజానికి తగిన సరైన కార్యక్షేత్రం గృహ సీమయే. ఈ కారణంగానే సృష్టికర్త ఆమెకు సంరక్షకునిగా పురుషుడిని నియమించాడు. ఆమె మాన మర్యాదలు గౌరవోన్నతులు, సంరక్షణా బాధ్యత పురుషునికి అప్పగించబడింది. ఈ విషయంగా పురుషుడు తీర్పుదినాన ప్రశ్నించబడతాడు. స్త్రీ పోషణ, సర్వావసరాల నెరవేర్పుల బాధ్యత పురుషుని భుజస్కందాలపై వుంచబడింది. తద్వారా స్త్రీకి తన ఉనికి, ఉద్దేశ్యాన్ని స్వేచ్ఛగా నిర్వర్తించే సంపూర్ణ అవకాశం లభించాలి. స్త్రీ అసలు బాధ్యత సర్వమానవ జాతి సంరక్షణ, దాని అభివృద్ధి, తన రక్తమాంసాలతో మానవ జాతిని పరిరక్షించడంగా వుంది. మానవ జాతికి శిక్షణ, దిశ నిర్దేశాన్ని అందించడం, మానవ సమాజ పురోభివృద్ధికి, నాగరికతా వికాసానికి అవసరమైన ఉత్తమ మానవ సమూహపు పెట్టుబడిని ఆమె అందించవలసి వుంది. ఇది ఆమె ప్రధాన కర్తవ్యంగా వుంది. సమాజానికి ఆమె చేస్తున్న ఈ మహోన్నత సేవ కారణంగానే స్త్రీ, పురుషుని కన్నా మూడింతల అధిక సేవకు, గౌరవానికి అర్హురాలయ్యింది. ఈ సేవలకు ఆమెను ఉత్తమ శిఖరాలకు చేర్చింది. ఈ హెూదా, స్థాయి స్త్రీకి సమానత్వపు స్థాయికంటే మరెంతో ఎత్తుకు చేర్చింది. ఈ ఉత్తమ స్థానం హెూదా గల స్త్రీని నేడు డబ్బు యంత్రంగా మలిచి రూపాయిలు పండించుకోవడానికి పరుగులు తీస్తున్నారు.

## ఆర్థిక సంరక్షణ

పురుషుడికి ఖవ్వాం బాధ్యతలు అప్పగించబడటానికి గల మరో కారణాన్ని చివరి దైవ నిబంధనావళి దివ్యఖుర్ఆన్ ఈ క్రింది మాటల్లో స్పష్టపరిచింది.

**"పురుషులు స్త్రీలకు ఖవ్వాంలు ఎందుకంటే, అల్లాహ్‌వారిలో ఒకరికి మరొకరిపై (శారీరక శక్తిరీత్యా) ఆధిక్యతలను ప్రసాదిం చాడు. ఇంకా పురుషులు తమ సంపదను వారి కొరకు ఖర్చు చేస్తారు." *(దివ్యఖుర్‌ఆన్ 4: 34)***

అనగా- కుటుంబాన్ని పోషించే, దాని అవసరాలు తీర్చే బాధ్యత పూర్తిగా పురుషునిపై మోపబడింది. ఎటువంటి ఫలాపేక్షాన్ని ఆశించ కుండా జీవితావసరాల సమకూర్పును పురుషుడు చేస్తాడు. తన ప్రతిభల శక్తియుక్తుల మేరకు ఈ బాధ్యతను నిర్వర్తిస్తాడు. భార్యాబిడ్డలను పోషించే చట్టపరమైన బాధ్యత, హక్కు పురుషునిపై ఉంది. ఈ శారీరక, మానసిక శక్తి సామర్థ్యాలే పురుషుడికి 'ఖవ్వాం' హెూదాను, బాధ్యతను అప్పగిం చాయి.

## సహజ శారీరక బాధ్యతలు

ప్రతి వ్యక్తిలో అన్నిరకాల యోగ్యతలు వుండటం సాధ్యంకాదు. ఒక్కొక్కరిలో ఒక్కో రకమైన ప్రతిభలు, యోగ్యతలు వుంటాయి. ఒకరు ఒక కార్యం కోసం సరైన వారైతే మరొకరు మరో కార్యానికి సరిపోతారు. ఒకరి శారీరక శక్తి, దాని నైజంలు, శ్రమ, బాధలను తట్టుకునేలా వుంటుంది. మరొకరు ఈ విషయంలో బలహీనులుగా వుంటారు. ఒకరికి విజ్ఞాన శాస్త్రంలో పాండిత్యముంటే - మరొకరికి ప్రత్యేక కళలో ప్రావీణ్యత ఉంటుంది. ఈ యోగ్యతలు, ప్రతిభల మధ్య అంతరం, ప్రతి ఇద్దరు వ్యక్తుల మధ్య తప్పనిసరిగా వుంటుంది. ఈ తేడాను మనం ఇరువురు పురుషుల మధ్య కన్నా స్త్రీ పురుషుల మధ్య ఇంకా స్పష్టంగా మనం గమనించగలం. ఈ అంతరం వ్యత్యాసాలు, వైరుధ్యాలనే ఇస్లామీయ ధర్మశాస్త్రం పరిగణన లోకి తీసుకుంటుంది. ఈ వ్యత్యాసాలు భావాత్మకంగానూ, శారీరకంగానూ

వుండి అది వ్యవహారాల నెరవేర్పును ప్రభావితం చేస్తుంది. ఈ సహజ నైజాలను ఇస్లామీయ ధర్మశాస్త్రం గుర్తిస్తుంది. దైవప్రవక్త(స) ఇలా నుడివారు :

"స్త్రీలో బౌద్ధిక, ధర్మజ్ఞాన బలహీనత వుంటుంది." (బుఖారి)

పై హదీసులో 'బౌద్ధికం' అంటే మానసిక దృఢత్వం అని తెలుసుకోవాలి. ధర్మజ్ఞానం అనగా దాని భౌతిక ఆచరణ అనగా శారీరక శక్తిగా అర్థమవుతుంది. అంటే- స్త్రీ మానసికంగానూ, శారీరకంగానూ సుకుమారత్వం, మృదుత్వం కలిగి వుంటుంది అని అర్థం. పై రెండు విషయాల్లో స్త్రీ, పురుషునికన్నా బలహీనురాలిగా వుంటుంది. (స్త్రీ- ఇస్లామీయ సమాజంలో- పేజి 200- మౌలానా జలాలుద్దీన్ ఉమరి, ఉర్దూగ్రంథం)

నేటి ఆధునిక పరిశోధనలు కూడా స్త్రీ మెదడు పురుషుని మెదడు కన్నా చిన్నదిగా వుంటుందని తెలిపాయి. (మౌలానా ముహమ్మద్ జఫరుద్దీన్- ఇస్లాం కా నిజామె ఇస్మత్ వ అజ్మత్ - పేజి, 247) అంతేకాక స్త్రీ ప్రతి స్థితిలో ప్రతి సమయంలో సంపూర్ణ ఆరోగ్యంగా వుండజాలదు. ఆమె జీవితంలోని కొంత సమయం ఇతరుల సహాయం పొందడంపై వివశురాలై ఉంటుంది. అంటే నెలవారి రుతుస్రావం, గర్భధారణ, దాని తాలూకు ప్రభావం, కాన్పు దాని తాలూకు శారీరక, మానసిక శ్రమ,వేదన, పాలుపట్టడం, బిడ్డ ఆలనా పాలనాలు అన్ని ఆమెకు తప్పనిసరి అవుతాయి. ఈ సమయాల్లో ఆమె శారీరకంగానూ, మానసికంగానూ అలజడికి, ఆందోళనకు, కొంత చికాకుకు గురవుతుంది. భావాత్మక లోకంలో కొన్ని సందర్భాలలో విహరిస్తుంది. మరికొన్ని సందర్భా లలో కోపధారి అవుతుంది. మరికొన్ని సందర్భాలలో స్వార్థపరురాలిగా ఆలోచిస్తుంది. మరికొన్ని సందర్భాలలో అమితమైన మోహావేశానికి, దయ

కరుణలకు లోనైపోతుంది. తన సౌందర్యం, సుకుమారత్వం పట్ల ఆందోళన చెందుతుంది. ఈ భావావేశాలన్నీ స్త్రీ లోపాలు కావు. సరికదా అవి సహజ మైనవిగా ఇస్లాం అంగీకరిస్తుంది. పై భావావేశాలు ఆమెకు సహజ సౌంద ర్యాలన్నీ తీర్మానిస్తుంది. స్త్రీ నుండి సమాజం ఏ ప్రయోజనాలను పొందా లని భావిస్తుందో– ఆమె సహజ నైజాల, భావనల పునాదులపైనే పొందాలి. ఆమెను పురుషునిలాగా మలిచే, కఠినంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేయడం అంటే ఆమెను విరిచివేయడం, ఆమె సహజత్వాన్ని ధ్వంసం చేయడమే అవుతుంది.

ఇస్లాం స్త్రీలోని పై అంశాలను బలహీనతలుగా కాక, ఆమె సహజ నైజాలుగా గౌరవిస్తుంది. అంతేకాక ఆమె జీవితపు ప్రతి కోణంలోనూ ఆమె సహజ నైజాన్ని పరిరక్షించే పనిచేపట్టింది. ఆమె సహజ నైజం ద్వారా ఉనికిలోకి వచ్చే ప్రతి అంశాన్ని గమనిస్తుంది. ప్రపంచంలోని కార్యాలన్ని ఒకే రకమైనవిగా వుండవు. చిన్నవి - పెద్దవి, కష్టమైనవి– తేలికవైనవి, ప్రధానమైనవి– సాధారణమైనవి లాంటి అనేక పనులు వుంటాయి. వాటి నిర్వహణకు ఆయా పనులను నిర్వర్తించగల ప్రతిభ నైజం గలవారిని ఎన్నుకోవడం తప్పనిసరి. శారీరక, మానసిక శక్తిసామర్థ్యాలను కూడా గమనంలో వుంచుకోవాలి. పురుషులు సాధారణంగా శారీరక శక్తిమంతు డుగా వుంటాడు. మానసికంగా కూడా దృఢత్వం అతని నైజంగా వుంటుంది. పునరుత్పత్తి ద్వారా స్త్రీలో ఏర్పడే భావోద్వేగాలు లేని వాడై ఉంటాడు. సాహసం, ధైర్యం కలిగివుంటాడు. ఈ సహజ లక్షణాల కారణంగానే అతనికి సంరక్షకుని బాధ్యత అప్పగించబడింది. అతను స్వాభావికంగా చేయగలిగిన కార్యాన్ని అతనికి అప్పగించడమయింది. గృహానికి బయట వున్న బరువు బాధ్యతలు, ఆర్థిక పరుగుపందేలు, పాలనా

రక్షణపరమైన కఠినశ్రమలు అన్ని పురుషునికి అప్పగించడమయింది.

నిస్వార్థంగా ఆలోచిస్తే- పైన పేర్కొన్న కార్యరంగాలన్ని ప్రకృతి పరంగా సహజ నైజాలపై ఆధారపడి స్త్రీ పురుషుల మధ్య పని విభజన-పంపిణీ జరిగినట్లు అర్థమవుతుంది. ఈ సహజ నైజం సృష్టికర్త ద్వారా ప్రసాదించబడింది. ఇది లింగభేదం వల్ల సంభవించినది కాదు. పురుషుడైన కారణంగా అతనికి శ్రేష్టత్వం అప్పగించబడలేదు. పురుషుని కోరిక, ప్రయత్నం వల్ల లభించినదీ కాదు. ఇది సృష్టికర్త రచన. ఆయన ప్రణాళికలో వున్న విశిష్టతల మూలంగా ఏర్పడిన సహజ అనివార్యత తప్ప మరేమీ కాదు. సృష్టికర్తచే రచించబడిన ఈ భిన్నత్వాలను బలవంతంగా, అసహజంగా, నైజాలకు ప్రతిభలకు వ్యతిరేకంగా తొలగించడానికి ప్రయత్నిస్తే- దాని తాలూకు కష్టనష్టాలను మానవ సమాజం అనుభవించక తప్పదు. అంతేకాదు, సృష్టికర్త ఈ అద్భుత రచనకు వ్యతిరేకంగా కృషి చేసే విద్రోహులుగా పరిగణించ బడతారు. ప్రకృతికి, సహజత్వానికి, దైవ సృష్టికి వ్యతిరేకంగా ఆచరించే వానికి బుద్ధిహీనుడని తప్ప మరే రకంగానూ పిలువలేము.

## స్వభావానికి విరుద్ధంగా పనిచేస్తే- దాని పరిణామాలు

సృష్టికర్త నిర్దేశించిన విధి విధానానికి వ్యతిరేకంగా మనిషి ఆలోచించిన ప్రతిసారీ పతనాలను చవిచూశాడు. స్త్రీ, దేవుని ఆదేశానికి వ్యతిరేకంగా సహజ పాత్రను దాస్యంగా భావించిందో సంపాదనా రంగంలో అడుగులు చాస్తూ అడుగిడిందో- అప్పుడు ఆమె ఒక ఎయిర్ హొస్టేస్‌గా, టెలిఫోన్ ఆపరేటర్‌గా, ప్రైవేట్ సెక్రెటరీ ఫ్యాక్టరీలో పనిమనిషి (సినిమా నటి, మోడల్, సెక్స్‌వర్కర్స్)గా మారి అనేకమంది పురుషులకు వినోద

వస్తువైన దాసిగా మారిపోయింది. పార్లమెంటులు, బ్యాంకులు, రాజకీయ వేదికలు, ట్రేడ్ యూనియన్లు, సంస్థలు, కార్యాలయాలు, కార్ఖానాలు, రక్షణ వ్యవస్థలు, డిపార్ట్‌మెంటల్ స్టోర్సు, వ్యాపార కూడళ్ళు, హెూటళ్ళలో ఆమె వేధించబడుతూనే ఉంది. అమెచే ఆశించబడిన సమానత్వం ఆమెకు లభ్యంకాలేదు. ఏ స్త్రీ కేవలం తన భర్త, పిల్లల పడకలు వేసేదో- ఆమె నేడు క్లబ్బుల్లో, హెూటళ్ళలో, ఎమ్యూజ్‌మెంట్ పార్కుల్లో అపరిచిత పురుషుల పడకలను సిద్ధపరుస్తుంది. ఏ స్త్రీ కేవలం తన కుటుంబ సభ్యుల కోసం వండి ప్రేమతో వడ్డించేదో- నేడు వేలాది పురుషుల వెటకారపు జోకులను భరిస్తూ వయ్యారాన్ని నటిస్తూ హెూటళ్ళలో వడ్డిస్తూ, లోలోన రోధిస్తూ బయటకు చిరునవ్వు పులుముకొని జీవిస్తుంది. మద్యాన్ని సరఫరా చేస్తూ అశ్లీలపు జోకులను,ఆహ్వానాలను విశాల హృదయంతో భరిస్తూ సహిస్తూ వుంది. వారి చేతికి తన శీలాన్ని అప్పగిస్తూ తద్వారా అంగడి బొమ్మగా అవమానించబడుతూ జీవితాన్ని వెళ్ళదీస్తుంది.

యూరప్‌లాంటి పాశ్చాత్య సంస్కృతికి గుడ్డిగా అనుసరించేవారు స్త్రీకి ఇచ్చింది ఏమీలేదు. సరికదా, ఆమె నుండి సర్వస్వాన్ని దోచుకున్నారు. ఆమె ఇల్లు ఆమె శాంతి, మానమర్యాదలు, సౌందర్య సుకుమారాలు, సహనం, ఆమె అంగాంగాలను దోచుకున్నారు. ఆమె పట్ల చేయని అన్యాయం, దౌర్జన్యం లేదు. అశ్లీలపు మరల్లో ఆమెను నలిపి నుజ్జునుజ్జు చేసి పారేశారు. ఆమెను 'హక్కులు', 'స్వేచ్ఛ' 'సమానత్వం' లాంటి అంద మైన నినాదాల ద్వారా వంచించారు. మోసపుచ్చారు. ఈ ప్రచార హెూరులో గుడ్డి అనుసరణలో పడి నేటి ఆధునిక (యూరప్) మహిళ తన మానమర్యాదలను పవిత్రతను పోగొట్టుకుంటుంది. స్త్రీని అవమానం

తిరస్కారాల అగాధంలో నెట్టివేసి, ఆమెకు రక్షణ సంరక్షణలు లేకుండా చేసి ఆమెను శ్రమ, శరీరాన్ని అమ్ముకునే యంత్రంగా చేసే షైతాన్ పన్నాగాలను నేడు అమలుచేస్తున్నారు. ఈ వాస్తవాన్ని ఆమె గుర్తించకుండా వుండేందుకు అందమైన నినాదాలు 'ఆకాశంలో సగం'లాంటి బిరుదుల మత్తును ఆమెకు నిరంతరం ఎక్కిస్తూ వున్నారు.

## స్త్రీకి సహజమైన సమానత్వం

ఒక స్పష్టమైన, నిస్సందేహమైన సత్యం ఏమిటంటే, సమస్త విశ్వాన్ని అందులోని మానవ సమాజాన్ని సృష్టించిన సృష్టికర్త, 1400 సంవత్సరాల క్రితం తన చివరి ప్రవక్త ముహమ్మద్(స) ద్వారా స్త్రీ పురుష సమానత్వానికి అవసరమైన ప్రణాళికను, జీవన విధానాన్ని, దాని విధి విధానాలను అందించాడు. అవి మాత్రమే సహజమైనవి, సహేతుకమైనవి, శాస్త్రీయ మైనవి కూడా.

"స్త్రీలపై పురుషులకు వున్నటువంటి హక్కులే వాస్తవానికి పురుషులపై స్త్రీలకూ ఉన్నాయి."అనే దైవ ప్రకటనలోనే నిజమైన స్త్రీ పురుష సమానత్వం ఇమిడి వుంది. ఖవ్వాం వాస్తవికత స్పష్టమయిన తర్వాత కూడా ఎవరైనా సందేహానికి లోనైతే పైన పేర్కొన్న ఒక్కో అంశాన్ని వాస్తవాల వెలుగులో పరిశీలించి చూసుకోవచ్చు. పక్షపాత రహితంగా, నిస్వార్థంగా పై అంశాలను పోల్చిచూస్తే ఇస్లామీయ సమానత్వంలోనే సహజత్వం, సమతుల్యం వుందని ఆమోదించి తీరుతారు. ఇస్లామీయ విధి విధానాలలోనే స్త్రీకి గౌరవోన్నతులు, రక్షణలు పుష్కలంగా లభించగలవని అంగీకరించి తీరుతారు. స్త్రీ శ్రేష్టత, ఉత్తమత్వం, ఆమె హక్కులు ఇస్లామీయ సమాజంలోనే పరిరక్షించబడతాయని తెలుసుకుంటారు.

## స్త్రీ పీడితురాలిగా ఎందుకు వుంది?

అయితే స్త్రీ, పురుషుల హక్కుల విషయంగా ఇస్లామీయ ధర్మం ఉత్తమమైన, అత్యంత సహజమైన సంతులన వ్యవస్థను అందించినప్పటికీ హిజ్రీ శకపు ప్రారంభ కాలంలో తప్ప– ఆ తర్వాత కాలం నుండి స్త్రీ పీడితురాలిగా ఎందుకు వుంది? అనే ప్రశ్న మెదడును తొలిచివేస్తూ వుంటుంది. ఈ ప్రశ్నకు సమాధానం భారత ఉపఖండంలోనే దొరుకుతుంది. భారత ఉపఖండంలో ముస్లిం రాజుల పాలనలోగాని, నేటి పాకిస్తాన్‌లోని ముస్లిం ప్రజాస్వామిక లేక మిలిటరీ పాలనలోగాని స్త్రీకిఎటువంటి సమానత్వం దొరికిందో మనకు తెలుసు.

వాస్తవిక దృష్టిలో లోతుగా పరిశీలిస్తే సమాధానం దొరకడం పెద్ద కష్టమైన విషయం కాదు. ప్రాథమికంగా ముస్లిం రాజ్యం, ఇస్లామీయ రాజ్యం రెండూ ఒక్కటికావు. ఈ రెండింటి మధ్య భూమ్యాకాశాలంత తేడా వుంది. ముస్లిం రాజుల రాజరికం– ఇస్లామీయ ఖిలాఫత్ రెండూ పరస్పర వ్యతిరేక మైనవి. నేటి ముస్లిం పాలక ప్రభుత్వాలు పాశ్చాత్య సిద్ధాంతాల ప్రభావంలో పడి, దాని తాలూకు పాలనా విధానాలను ఆచరిస్తున్నారు. ఫలితంగా ఇస్లామీయ సభ్యతా సంస్కారాలకు, ఆస్కారం లేకుండా పోయింది. ఇస్లాం వ్యతిరేక ఆచార వ్యవహారాలు, నమ్మకాలు, సంస్కృతులు ప్రబలిపోయాయి. మొత్తం సమాజం పాశ్చాత్య ప్రభావంతో కొట్టుకొని పోతూవుంది. ఇస్లామీయ విలువలను, చట్టాలను తుంగలో తొక్కి లేదా వాటిని అటు ఇటు విరిచి లేక సాగదీసి ఒక అష్టావక్ర విధానాన్ని తయారు చేసి ప్రజలకు అందిస్తున్నారు. ఇస్లామీయ ఖిలాఫత్ పాలనకు, ఈ అష్టావక్ర పాలనా విధానాలకు ఎక్కడా పొంతనలేదు. అయితే ఈ పాశ్చాత్య విష విధానాల ప్రభావం ముస్లిం సమాజాన్ని ఎంతగా ప్రభావితం

చేసిందంటే వారు తమ పునాదులను, ప్రాథమిక విషయాలనే మర్చి పోయారు.

## సకారాత్మక కృషికి యత్నం

నేడు స్త్రీ పీడితురాలిగా వుండటానికి మూల కారణం ఏమిటంటే, ఆమెకు ఇస్లాం అందించిన గౌరవమర్యాదలు, శ్రేష్టతలు, ఔన్నత్యాల నుండి ఆమె వంచించబడుతూ ఉంది. మరోవైపున పురుషుడు సృష్టికర్త నిర్దేశించిన ఆదేశాలను అనుసరించడంలేదు. ఆర్థిక బాధ్యతలు, మహర్, పోషణ, సంరక్షణలు, వారసత్వపు హక్కుల వంటి వ్యవహారాల్లో దైవాదేశాలు ఉల్లంఘించబడుతున్నాయి. ఒకరి హక్కులు మరొకరు కబళించ చూస్తున్నారు. తలాఖ్ వాస్తవికతను గుర్తించక, దాని హక్కులను నెరవేర్చక స్త్రీని హింసిస్తున్నారు. ఈ హింసకు వ్యతిరేకంగా జరిగే ప్రతి ఆందోళన, ఉద్యమం ఆహ్వానించదగినదే. ప్రతి విశ్వాసి ఈ ఉద్యమాల్లో పాల్గొనాలి. అయితే ఒక తప్పును సరిదిద్దడానికి బయలుదేరి మరో పెద్ద తప్పు చేయకూడదు. ఈ ఉద్యమాలు, ఆందోళనలు అన్ని ఇస్లామీయ విలువల పునఃస్థాపనకు సహకారులైతే వాటివల్ల స్త్రీకి ప్రయోజనం చేకూరుతుంది. అయితే కేవలం హక్కుల పేరుతో ఒక కుట్రపూరిత బృందం స్త్రీని అంగడి సరుకుగా, అంగాంగాలు ప్రదర్శించే అంగడి బొమ్మగా, మగవాడి వినోదానికి ఉపయోగపడే విలాస వస్తువుగా మార్చే ప్రయత్నం చేస్తుంది. స్త్రీని పశ్చిమ దేశాల రంగులో రంగరించడానికి 'స్త్రీ స్వేచ్ఛ' పేరిట కుటుం బాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తుంది. సింగిల్ వుమెన్- సింగిల్ మెన్, సోషల్ ఇంజనీరింగ్ లాంటి ఆధునాతన పేర్లతో దాడి చేస్తుంది. ఈ బృందంతో లేక ఈ సైద్ధాంతిక బేహారులతో ఇస్లాం సైద్ధాంతిక యుద్ధం చేస్తుంది.

## రండి! ఖుర్‌ఆన్ ద్వారా పరిష్కరించుకుందాం

పై సైద్ధాంతిక,ఆచరణాత్మక తర్కం ద్వారా, ఇస్లాం ప్రసాదించిన మానవ హక్కులు మాత్రమే స్త్రీ పురుషుల మధ్య న్యాయవంతమైన, సహజమైన సమానత్వాన్ని సాధించగలవని రుజువు అయ్యింది. అదే సమయంలో ఎక్కడ అయితే ఇస్లామీయ జీవన విధానానికి తిలోదకాలు ఇవ్వబడిందో లేక అవహేళన చేయబడిందో అక్కడ ఆయాజాతులు అనైతికతకు, భ్రష్టత్వానికి తుదకు పతనానికి గురయ్యాయి. మానవ హక్కులు, మరీ ప్రత్యేకించి స్త్రీల హక్కుల హననానికి ఆ జాతులు పూను కున్నాయి. వినాశనానికి నాంది పలికాయి. పతనపు అగాధాలలో పడి పోయాయి. తుదకు చరిత్ర పెంటకుప్పపై విసిరివేయబడ్డాయి. ఇస్లా మీయ జీవన విధానం మాత్రమే, దాని న్యాయ వ్యవస్థ మాత్రమే- విశ్వాసం, అజ్ఞానం, తర్కం, అనుభవం, ఆచరణల ప్రమాణాల ద్వారా సత్యమైనదని రుజువు అయ్యింది.

*(ఆలమీ తర్జుమానుల్ ఖుర్‌ఆన్- నవంబర్ 2011లో ముద్రిత వ్యాసం)*